## ఐపీఎల్‌పై నీలినీడలు

గ్యాస్ కొరత, విమాన సమస్యలు తప్పవా?




# మానేరు జనత ®

తెలుగు దినపత్రిక ఇది జనం గొంతుక

11.3.2026 బుధవారం Wednesday | సంపుటి (Volume): 10 సంచిక (Issue) : 321 | పేజీలు : 8 Pages : 8 | వెల : 2 | Published from : Karimnagar



సమస్య ఏదైనా
జనం కోసం జనతా..
ఇదే మా ఆహ్వానం
ప్రజలు, ప్రభుత్వానికి మధ్య వారధి మీడియా
ప్రజా సమస్యలను వెలికితీసి..
వాటి పరిష్కారానికి పునాది వేసేది మీడియా
మీ సమస్య ఏదైనా మీ తరుపున నిలబడి
అటు అధికారులను గానీ,ఇటు రాజకీయ నాయకులను గానీ
నిలదీస్తూ, నిజాన్ని నిగ్గు తేలుస్తుంది జనతా..
రండి..మీ కలాన్ని కదపండి..
మీ గళాన్ని వినిపించండి.
అందరం కలిసికట్టుగా..
"జనతా"తో కలిసి ప్రజా సమస్యలపై పోరాడుదాం..!!
మొక్కవోని దీక్షతో పని చేద్దాం.. తగ్గేదేలే..!
జనం కోసం "జనతా"..

సంప్రదించాల్సిన మొబైల్ నంబర్.. 7989867251
- ఎడిటర్


# అన్ని శాఖలకు సముచిత నిధులు

## వాస్తవిక కోణంలో రాష్ట్ర బడ్జెట్ రూపకల్పన




- గ్రామపంచాయతీలకు శాశ్వత భవనాలు
- అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లలో ఉపాధి కోర్సులు
- హాస్టళ్లు, గురుకులాల అభివృద్ధికి నిధుల మంజూరు
- తెలంగాణ టూరిజాన్ని ఉన్నత స్థాయికి తీసుకెళ్లాలి
- ప్రీ బడ్జెట్ సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

**జనతా న్యూస్, హైదరాబాద్ :** రాబోయే మూడేళ్లలో శాశ్వత భవనాలు లేని అన్ని గ్రామ పంచాయతీలకు కొత్త భవనాలు నిర్మిస్తామని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. బడ్జెట్‌ను పురస్కరిం చుకుని మంగళవారం వివిధ శాఖల అధికారులు, మంత్రులతో డిప్యూటీ సీఎం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ శాఖ అధికారులతో సమావేశమై, హాస్టళ్లు, గురుకులాల అభివృద్ధికి నిధుల మంజూరుపై సమీక్షించారు. 'తహసీల్దార్, ఎంపీడీవో కార్యాలయాలు కలిపి నిర్మించే అవకాశాలు పరిశీలించాలని అన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారుల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలి. అదే విధంగా అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లలో ఉపాధి కల్పించే కోర్సులు ప్రవేశపెట్టాలి. గ్లోబల్ సమ్మిట్‌లో ఒప్పందం కుదుర్చుకున్న కంపెనీలతో ఏటీసీ కోర్సులు ప్రారంభిస్తాము. ఏజెన్సీ ప్రాంతాల్లో ఇసుక మైనింగ్ ట్రైబల్ ఏజెన్సీల ద్వారానే జరగాలని భట్టి విక్రమార్క వెల్లడించారు. ఐటీడీఏల సహకారంతో గిరిజనులను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దాలి. తెలంగాణ పర్యాటక రంగాన్ని ఉన్నత స్థాయికి తీసుకెళ్లాలి. కవ్వాల్, శ్రీశైలం టైగర్ జోన్ల అభివృద్ధిపై ప్రత్యేక ప్రణాళికలు రూపొందించాలి. ప్రభుత్వం

మిగతా 2 లో

## హైదరాబాద్ చేరుకున్న కొత్త గవర్నర్

### శివప్రతాప్ శుక్లాను స్వాగతించిన ముఖ్యమంత్రి

తెలంగాణకు కొత్తగా నియమితులైన నూతన గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా మంగళవారం ఉదయం శంషాబాద్ ఎయిర్ పోర్ట్ చేరుకున్నారు. ఎయిర్‌పోర్టుకు చేరుకున్న సిఎం రేవంత్ తదితరులున గవర్నర్‌కు స్వాగతం పలికారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు మంత్రి శ్రీధర్ బాబు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, డీజీపీ శివధర్ రెడ్డి, ఇతర ఉన్నతాధికారులు గవర్నర్‌కు స్వాగతం పలికి వారిలో ఉ న్నారు. అనంతరం గవర్నర్ నేరుగా లోక్‌భవన్ చేరుకున్నారు.






## దేశీయంగా 10శాతం ఎల్పీజీ

# ఉత్పత్తి పెంపు

### గ్యాస్ కంపెనీలకు కేంద్రం ఆదేశం

- పెట్రో కంపెనీలతో కమిటీ ఏర్పాటు
- కృత్రిమ కొరత సృష్టిస్తే అత్యవసర చట్టం ప్రయోగం
- కేంద్రమంత్రులతో ప్రధాని మోడీ అత్యవసర భేటీ
- పెట్రో, గ్యాస్ నిల్వలు, సరఫరాలపై సమీక్ష

దేశవ్యాప్తంగా ఎల్పీజీ గ్యాస్ కొరత పెరుగుతున్న నేపథ్యంలో, కేంద్ర పెట్రోలియం శాఖ రంగంలోకి దిగింది. గ్యాస్ ఉత్పత్తిని తక్షణమే పెంచాలని ప్రభుత్వ, ప్రైవేట్ రంగ ఇంధన కంపెనీలకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. కనీసం 10శాతం గ్యాస్ ఉ త్పత్తిని పెంచాలని కేంద్రం ఆదేశించింది.





## రంగానాయక్ సాగర్‌పై ఎందుకీ తాత్సారం

ఆందోళన చేస్తున్న రైతుల అరెస్ట్ దుర్మార్గం

మండిపడ్డ కేంద్రమంత్రి బండి సంజయ్ 3



## 13న పీఎం కిసాన్ నిధులు విడుదల

అసోం వేదికగా ప్రధాని పంపిణీ 2

## లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లపై

# అవిశ్వాసం



- జగదంబికా పాల్ ప్రత్యేక స్పీకర్‌గా విధులు
- చర్చను ప్రారంభించిన కాంగ్రెస్ ఎంపి జావెద్
- విపక్ష నేతను అవమానిస్తూ మాట్లాడేందుకు నిరాకరించారని ఆరోపణ
- కాంగ్రెస్ సంప్రదాయాలు పాటించడం లేదన్న కిరణ్ రిజిజు
- నెహ్రూను తిట్టేవారు ఆయనను జపిస్తున్నారంటూ ప్రియాంక ఎదురుదాడి

లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాపై అవిశ్వాస తీర్మానం గురించి లోక్‌సభలో చర్చ ప్రారంభమైంది. ఓం బిర్లాపై అవిశ్వాస తీర్మానాన్ని కాంగ్రెస్ ఎంపీ మహమ్మద్ జావెద్ లోక్‌సభలో మంగళవారం ప్రవేశపెట్టారు. అనంతరం దీనిపై చర్చ ప్రారంభమైంది. ఈ చర్చ కోసం పది గంటల సమయం కేటాయించారు. అనంతరం తీర్మానంపై ఓటింగ్ నిర్వహించనున్నారు.

3





## లక్షల గొంతుకల పోరాటం..

## 15 ఏళ్ల కిందటి ఉద్యమ ఘట్టం

- మిలియన్ మార్చ్‌ను స్మరించుకున్న కేటీఆర్
- మిలియన్ మార్చ్‌కు 15 ఏళ్లు పూర్తయిన సందర్భంగా కేటీఆర్ స్పెషల్ పోస్టు
- ఉద్యమంలో అదొక కీలక ఘట్టమని వెల్లడి
- నిర్బంధాలు ఉద్యమకారుల స్ఫూర్తిని ఆపలేకపోయాయని వ్యాఖ్య
- ట్యాంక్‌బండ్‌పై లక్షల గొంతుకలు గర్జించాయని పోస్టులో పేర్కొన్న కేటీఆర్

తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన ఉద్యమంలో కీలక ఘట్టమైన 'మిలియన్ మార్చ్'కు నేటితో 15 సంవత్సరాలు పూర్తయ్యాయి. ఈ చారిత్రక సందర్భాన్ని పురస్కరించుకుని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఆనాటి ఉద్యమ స్ఫూర్తిని గుర్తుచేసుకున్నారు. తెలంగాణ ఉద్యమాన్ని ఉవ్వెత్తున ఎగసేలా చేసిన అద్భుత పోరాట రూపాల్లో ఇదొకటని ఆయన పేర్కొన్నారు.

3

## వరంగల్ సమగ్రాభివృద్ధికి ప్రత్యేక చర్యలు



2

- త్వరలో ఎంజీఎం హాస్పిటల్ ప్రారంభం
- అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన
- యుద్ధ ప్రాతిపదికన అభివృద్ధి పనులు
- వరంగల్ నగరాభివృద్ధిపై జిల్లా ప్రజాప్రతినిధులు
- మంత్రి పొంగులేటి సుదీర్ఘ సమీక్ష

వరంగల్ నగర సమగ్రాభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని ప్రభుత్వ ఆలోచనలకు అనుగుణంగాపని చేయాలని ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులను ఆదేశించారు.

# 13న పీఎం కిసాన్ నిధులు విడుదల

## అసోం వేదికగా ప్రధాని పంపిణీ



**న్యూఢిల్లీ, మార్చి10 :** దేశంలోని కోట్లాది మంది అన్నదాతలకు కేంద్ర ప్రభుత్వం చెప్పింది. పీఎం కిసాన్‌కు సంబంధించిన 22వ విడత నిధులు.. రైతుల ఖాతాల్లో జమ కానున్నాయి. దేశ వ్యాప్తంగా రూ.9.32 కోట్ల మంది రైతుల ఖాతాల్లో రూ.2000 వేల చొప్పున జమ కానున్నాయి. రైతులకు పెట్టుబడి సాయం అందించేందుకు కేంద్రం అమలు చేస్తున్న పీఎం కిసాన్ నిధులు మార్చి 13న విడుదల కానున్నాయి. ఈ పథకం కింద 22వ విడత నిధులను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విడుదల చేయనున్నారు. దేశవ్యాప్తంగా 9.32 కోట్ల మంది రైతుల ఖాతాల్లో రూ.2 వేల చొప్పున జమ కానున్నాయి. ప్రధాని మోదీ.. అస్సాంలోని గువాహటి వేదికగా నిర్వహించే కార్యక్రమంలో పీఎం కిసాన్ నిధులను విడుదల చేయనున్నట్లు కేంద్ర వ్యవసాయశాఖ ఉన్నతాధికారి ఒకరు వెల్లడించారు. పీఎం-కిసాన్ పథకాన్ని 2019లో మోదీ సర్కారు ప్రారంభించింది. ఏటా మూడు దఫాలుగా రూ.2 వేలు చొప్పున మొత్తం రూ.6 వేలు రైతుల ఖాతాల్లో వేస్తారు. ఈ దఫా కోసం మొత్తం రూ.19 వేల కోట్ల నిధులను కేటాయించారు. అస్సాంలోని గువాహటి వేదికగా నిర్వహించే కార్యక్రమంలో పీఎం-కిసాన్ నిధులను విడుదల చేయనున్నట్లు వ్యవసాయశాఖ ఉన్నతాధికారి ఒకరు వెల్లడించారు. గత ఏడాది నవంబర్ 19వ తేదీన 21వ విడత పీఎం-కిసాన్ నిధులు విడుదల చేశారు. ఈ పథకం ద్వారా దేశంలో పదకొండు కోట్ల మంది రైతులకు లబ్ధి చేకూరనుంది. ఇప్పటి వరకు 21 విడతల్లో రూ.4 లక్షల కోట్లకు పైగా అన్నదాతలకు ఈ నిధులు అందించబడ్డాయి. కాగా, ఏపీ ప్రభుత్వం ఇదే సమయంలో పీఎం-కిసాన్‌తో కలిపి అన్నదాత సుఖీభవ నిధులు విడుదల చేస్తున్న విషయం తెలిసిందే.

# మా భూములు మాకివ్వాలి

## కూల్చినందకు నష్టపరిహారం చెల్లించాలి.. వెలుగమట్ల బాధితుల ఆవేదన

**హైదరాబాద్,మార్చి10 :** ఖమ్మం జిల్లా వెలుగుమట్ల భూదాన్ భూముల్లో పేదలు ఎంతో కష్టపడి రూపాయి రూపాయి కూడ బెట్టుకుని కట్టుకున్నఇళ్లను రేవంత్ సర్కార్ బుల్డోజర్లతో నేలమట్టం చేయడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వం కనికరం లేకుండా వ్యవహరించిన తీరుతో పేదలకు నిలువ నీడ లేకుండా పోయింది. కాంగ్రెస్ సర్కార్ పేదలను వారి ఇళ్లలో నుంచి బలవంతంగా ఖాళీ చేయించి ఇళ్లను కూల్చేసింది. ప్రభుత్వ చర్యలతో భూదాన్ భూముల్లో ఇండ్లను కోల్పోయిన పేదలు నిర్దాక్షిణ్యంగా రోడ్డున పడ్డారు. కాంగ్రెస్ సర్కార్ దౌర్జన్యంపై వెలుగుమట్ల బాధితురాలు తీవ్రంగా మండిపడ్డది. ప్రెస్ మీట్‌లో మాట్లాడుతూ.. ఇల్లు కోల్పోయిన వాళ్ల ఆవేదనను పంచుకుంది. మా భూములు మాకివ్వాలి.. మీరిచ్చేది కాదు.. మిమ్మల్ని ఇవ్వమని మేం అడగడం లేదు. ముందు రండి. లా అండ్ ఆర్డర్ ప్రకారంగా వెళ్దామని అడుగుతున్నాం. ఒక్కొక్కరికి నష్టపరిహారాలు చెల్లించాలి. మీ సొమ్ము తీసుకుని మేం ఇళ్లు కట్టుకోలేదు. మా సొమ్ము మీద ఇలా చేయడానికి మీకే మాత్రం అర్హత లేదు. అక్కడున్న ప్రజలకు అన్ని సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేసింది. కట్టుబట్టలతో ఇండ్లలో నుంచి బయటకు వచ్చి నిరాశ్రయులైన బాధితులు సామాగ్రితో చెట్ల కింద, వాహనాల్లో తలదాచుకుంటున్న దృశ్యాలు ఇప్పటికే అందరినీ కలిచి వేస్తున్నాయి. వెలుగుమట్ల బాధితుల దయనీయ పరిస్థితి ఎలా ఉందో కళ్లకు కట్టినట్టు చూపించే దృశ్యాలు ఇప్పటికే సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయని తెలిసిందే.

# 22న నర్మెట్ట ఆయిల్ పామ్ యూనిట్ ప్రారంభోత్సవం

## 20 నుంచి 22 వరకు రైతు మేళా నిర్వహణ

## ప్రారంభోత్సవ కార్యక్రమ వేడుకలపై మంత్రి తుమ్మల సమీక్ష

**హైదరాబాద్,మార్చి10 :** రాష్ట్రంలో ఆయిల్ పామ్ సాగు అభివృద్ధి దిశగా మరో కీలక అడుగు పడుతోందని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. సిద్దిపేట జిల్లాలోని నంగునూరు మండలం నర్మెట్ట గ్రామంలో నిర్మించిన ఆధునిక ఆయిల్ పామ్ ప్రాసెసింగ్ యూనిట్‌ను ఈ నెల 22వ తేదీన గౌరవ ముఖ్యమంత్రి గారి చేతుల మీదుగా ఘనంగా ప్రారంభించనున్నట్లు మంత్రి పేర్కొన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో తెలంగాణ ఆయిల్ ఫెడ్ ఆధ్వర్యంలో స్థాపించబడిన రెండు ఆయిల్ పామ్ ప్రాసెసింగ్ మిల్లులు నిర్వహణలో ఉన్నాయని మంత్రి తెలిపారు. ఈ మిల్లుల సమిష్టి సామర్థ్యం గంటకు 120 మెట్రిక్ టన్నులు గా ఉందని చెప్పారు. ఈ ప్రాసెసింగ్ యూనిట్లు ఆయిల్ పామ్ రైతులు పండించే పండ్లను త్వరితగతిన ప్రాసెస్ చేసి వారికి సరైన మార్కెట్ అవకాశాలు కల్పిస్తూ కీలక పాత్ర పోషిస్తున్నాయని వివరించారు. ఈ నేపథ్యంలో తెలంగాణ ఆయిల్ ఫెడ్ సిద్ధిపేట జిల్లాలోని నంగునూరు మండలం నర్మెట్ట గ్రామంలో సుమారు రూ.300 కోట్ల అంచనా వ్యయంతో ఆధునిక ఆయిల్ పామ్ ప్రాసెసింగ్ ఫ్యాక్టరీని నిర్మించిందని మంత్రి తెలిపారు. ప్రారంభ దశలో ఈ యూనిట్ గంటకు 30 టన్నుల (30 ౼ఖఊ) సామర్థ్యంతో పనిచేయనుండగా, భవిష్యత్తులో దీనిని గంటకు 120 టన్నుల (120 ౼ఖఊ) వరకు విస్తరించే విధంగా రూపకల్పన చేసినట్లు చెప్పారు. సుమారు రూ.300 కోట్ల వ్యయంతో నిర్మించిన ఈ ఆధునిక ప్రాసెసింగ్ యూనిట్ ఆయిల్ పామ్ రైతులకు ఎంతో మద్దతుగా నిలవనుందని మంత్రి పేర్కొన్నారు. ఈ యూనిట్ ప్రారంభంతో ఆయిల్ పామ్ సాగు చేస్తున్న రైతులకు ప్రాసెసింగ్, నిల్వ మరియు మార్కెటింగ్ సౌకర్యాలు మరింత సులభంగా అందుబాటులోకి రానున్నాయని మంత్రి తెలిపారు. రైతులు తమ పంటలను నేరుగా ఈ ప్రాసెసింగ్ యూనిట్‌కు తీసుకువచ్చి ప్రాసెస్ చేయించుకునే అవకాశం ఉంటుందని చెప్పారు. ఆధునిక సాంకేతికతతో నూనె తయారీ జరగడం వల్ల నాణ్యత మెరుగుపడటంతో పాటు రైతులకు మెరుగైన ధరలు లభించే అవకాశం ఉంటుందని మంత్రి వివరించారు. ఈ ప్రారంభోత్సవాన్ని పురస్కరించుకుని వ్యవసాయ మరియు అనుబంధ శాఖల ఆధ్వర్యంలో ఈ నెల 20 నుంచి 22 వరకు మూడు రోజుల పాటు రైతు మేళా నిర్వహించనున్నట్లు మంత్రి తెలిపారు. ఈ మేళాలో ఆధునిక వ్యవసాయ పద్ధతులు, నూతన యంత్రాలు, ఆయిల్ పామ్ సాగు విధానాలు, ఉత్పత్తి పెంపు మార్గాలు, ప్రభుత్వ పథకాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు చెప్పారు. వివిధ శాఖల స్టాళ్లు ఏర్పాటు చేసి రైతులకు ప్రత్యక్షంగా సమాచారం అందించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాల నిర్వహణపై వ్యవసాయ మరియు అనుబంధ శాఖ అధికారులతో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రారంభోత్సవ కార్యక్రమం విజయవంతంగా జరిగేలా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులకు మంత్రి ఆదేశించారు.

# అన్ని శాఖలకు సముచిత నిధులు

మొదటి పేజీ తరువాయి

ఎకో టూరిజం, టెంపుల్ టూరిజం అభివృద్ధిపై చర్యలు తీసుకుంటుంది.డ్రగ్స్ మహమ్మారి నివారణకు గ్రామస్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి. డ్రగ్స్ దుష్ప్రభావాలపై కళారూపాల ద్వారా యువతకు అవగాహన కల్పించాలి' అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. ఇదిలావుంటే రాష్ట్రంలో పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి వ్యవస్థను మరింత బలోపేతం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి సీతక్క స్పష్టం చేశారు. గ్రామాల అభివృద్ధి, ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడం, గ్రామస్థాయిలో ప్రజాప్రతినిధుల పాత్రను బలోపేతం చేయడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో బ్జడెట్ వినియోగం, వచ్చే ఏడాది బ్జడెట్ ప్రతిపాదనలపై విస్తృతంగా చర్చించారు. విభాగాల వారీగా అధికారులు బ్జడెట్ ప్రతిపాదనలు సమర్పించగా వాటిలో పలు మార్పులు చేయాలని అధికారులకు సూచించారు. అలాగే ఈ ఆర్థిక సంవత్సరం ముగిసే లోపు కేంద్ర ప్రభుత్వం నుంచి రాష్టానికి రావాల్సిన నిధులను పూర్తి స్థాయిలో విడుదల చేయించుకోవాలని అధికారులను ఆదేశించారు. ఒక్క రూపాయి కూడా. పెండింగ్ పడకుండా, వెనక్కి పోకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని నిర్దేశిరచారు. గత ప్రభుత్వ నిర్ణయాల కారణంగా గ్రామాలకు కేంద్ర నిధులు చాలా వరకు పెండింగ్లో ఉన్నాయని, ఈనేపథ్యంలో రాష్టానికి హక్కుగా రావాల్సిన వాటాను సాధించాలని అధికారులకు దిశానిర్దేశర చేశారు. కేంద్రానికి రాష్ట్రం భారీగా పన్నులు చెల్లిస్తున్న నేపథ్యంలో రాష్టానికి రావాల్సిన నిధులను సమర్థంగా సాధించుకోవాలని మంత్రి పేర్కొన్నారు. ప్రతి రూపాయిని జాగ్రత్తగా ఖర్చు చేస్తే అభివృద్ధికి ఎలాంటి ఆటంకాలు ఉండవన్నారు. ముఖ్యంగా కేంద్రం నుంచి రావాల్సిన 15వ ఆర్థిక సంఘం నిధులు పెండింగ్లో ఉన్నాయని, అవసరమైన యుటిలిటీ సర్టిఫికెట్లు సమర్పించి వాటిని త్వరగా విడుదల చేయించు కోవాలన్నారు. 99 రోజుల ప్రణాళికల్లో పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ నంబర్ వన్ స్థానంలో నిలవాలని ఆకాంక్షించారు. జిల్లాల వారీగా నిర్మాణంలో ఉన్న ఇందిరా మహిళా శక్తి భవనాలను త్వరితగతిన పూర్తి వేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం జూన్ 2 నాటికి ఈ భవ నాలను ప్రారం భించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆనంతరం వాటర్ షెడ్ డెవలప్మెంట్ కార్యక్రమంపై మంత్రి సమీక్ష నిర్వహించారు. ఆదివాసి, ఏజన్సి, గిరిజన ప్రాంతాల్లో అనేక వాగులు ఉన్నప్పటికీ వేసవికాలంలో సాగు, తాగునీటి సమస్యలు తలెత్తుతున్నాయని మంత్రి పేర్కొన్నారు.



# పారదర్శక సేవలే లక్ష్యం

## భూముల రీ-సర్వే కోసం ఆధునిక 'రోవర్ల' కొనుగోలు

## డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో బ్జడెట్ సన్నాహక సమావేశం

**హైదరాబాద్,మార్చి10 :** రాష్ట్రంలో భూ లావాదేవీలను మరింత పారదర్శకంగా నిర్వహించి, ప్రజలకు ముఖ్యంగా రైతులకు అత్యుత్తమ సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. మంగళవారం సచివాలయంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అధ్యక్షతన జరిగిన 2026-27 బడ్జెట్ సన్నాహక సమావేశంలో మంత్రి పాల్గొన్నారు. సందర్భంగా రెవెన్యూ, హౌసింగ్, సమాచార శాఖలకు సంబంధించిన బ్జడెట్ ప్రతిపాదనలను సమర్పిస్తూ మంత్రి పలు కీలక అంశాలను వెల్లడించారు: భూ సమస్యల పరిష్కారంలో జాప్యాన్ని నివారించడానికి రెవెన్యూ, స్టాంప్స్ / రిజిస్ట్రేషన్, సర్వే విభాగాలను ఒకే గొడుగు కిందకు తీసుకువస్తున్నట్లు మంత్రి తెలిపారు. ఇందుకోసం ఒక ప్రత్యేక పోర్టల్‌ను అందుబాటులోకి తీసుకురానున్నట్లు వివరించారు. పాత పద్ధతులకు స్వస్తి చెప్పి, అత్యాధునిక 'రోవర్' పరికరాలతో భూముల సర్వే నిర్వహించనున్నట్లు మంత్రి ప్రకటించారు.ఇప్పటికే మండలానికి ఒకటి చొప్పున 460 రోవర్లను కొనుగోలు చేశామని తెలిపారు.వచ్చే బ్జడెట్‌లో మరో 400 రోవర్ల కొనుగోలుకు ప్రతిపాదనలు సిద్ధం చేశామన్నారు. రాష్ట్రంలో నక్షా (మ్యాప్) లేని 373 గ్రామాల్లో త్వరలోనే రీ-సర్వే చేపట్టబోతున్నామని, ఇందుకు సంబంధించి 2026-27 బ్జడెట్‌లో తగిన నిధులు కేటాయించాలని ఉప ముఖ్యమంత్రిని కోరారు. తహశీల్దార్ కార్యాలయాలకు శాశ్వత ప్రభుత్వ భవనాలను నిర్మించనున్నట్లు మంత్రి తెలిపారు. ప్రజా పరిపాలన సౌలభ్యం కోసం వీటికి అవసరమైన బ్జడెట్ కేటాయింపులు జరపాలని విజ్ఞప్తి చేశారు. సమావేశంలో రెవెన్యూ మరియు ఆర్థిక శాఖల ఉన్నతాధికారులు పాల్గొని శాఖల వారీగా నిధుల అవసరాలపై చర్చించారు.

# వరంగల్ సమగ్రాభివృద్ధికి ప్రత్యేక చర్యలు

## త్వరలో ఎంజీఎం హాస్పిటల్ ప్రారంభం

## అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన

## యుద్ధ ప్రాతిపదికన అభివృద్ధి పనులు

## వరంగల్ నగరాభివృద్ధిపై జిల్లా ప్రజాప్రతినిధులు

## మంత్రి పొంగులేటి సుదీర్ఘ సమీక్ష



హైదరాబాద్,మార్చి 10 : వరంగల్ నగర సమగ్రాభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని ప్రభుత్వ ఆలోచనలకు అనుగుణంగాపని చేయాలని ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులను ఆదేశించారు. మంగళవారం నాడు సచివాలయంలోని తన కార్యాలయంలో వరంగల్ జిల్లా అభివృద్ధిపై దేవాదాయ, అటవీ శాఖ మంత్రి శ్రీమతి కొండా సురేఖతో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ హైదరాబాద్ నగరానికి ధీటుగా వరంగల్‌ను అభివృద్ధి పరచాలన్న కృత నిశ్చయంతో వరంగల్ నగర అభివృద్ధిపై గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ప్రత్యేక దృష్టి సారించారని అన్నారు. వరంగల్ నగర అభివృద్ధికి ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాల అమలులో వేగం పెంచాలని ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులు చేపట్టాలని సూచించారు. హైదరాబాద్ తర్వాత అత్యంత ప్రాధాన్యత కలిగిన ఉమ్మడి వరంగల్ జిల్లాలో చేపట్టిన వివిధ ప్రగతి పనులు వచ్చే జూన్ 2వ తేదీ కల్లా పూర్తి కావాలని, గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి చేతుల మీదుగా ప్రారంభించేందుకు నిర్విరామంగా పనిచేయాలని సూచించారు. భద్రకాళి ఆలయ అభివృద్ధి పనులు, భద్రకాళి చెరువు డీ సిల్టేషన్ అంశాలకు సంబంధించి ఆలయ మాడవీధులలో కృష్ణశిలతో నిర్మాణం చేసేందుకు తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. భద్రకాళి చెరువు హెడ్ రెగ్యులేటర్ వద్ద ఇన్ ఫాల్ అవుట్ ఫాల్ విషయంలో భూ సేకరణను వేగవంతం చేయాలన్నారు. గత ప్రభుత్వం ఆర్భాటంగా శంకుస్థాపన చేసి గాలికి వదిలేసిన వరంగల్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్మాణ పనులను పూర్తి చేశామని జూన్ నాటికి ప్రజలకు అందుబాటులోకి తెచ్చే విధంగా చర్యలు తీసుకోవాల న్నారు ఈ ఆసుపత్రి నిర్మాణ పనులు, ఆసుపత్రి సామగ్రి ఏర్పాటు, డాక్టర్ల నుంచి మె-ంత్తం సిబ్బంది నియామకానికి సత్వరమే కార్యాచరణను పూర్తి చేయాలని ఆదేశించారు. ఇన్నర్ రింగ్ రోడ్డు, అవుటర్ రింగ్ రోడ్డుకు అదేవిధంగా వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో మంజూరైన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ భూసేకరణను వేగవంతం చేయాలన్నారు. వరంగల్ పట్టణంలో 5,257 కోట్ల రూపాయిలతో చేపట్టే భూ గర్భ డ్రైనేజీ పనులకు సంబంధించి వెంటనే టెండర్ ప్రక్రియను పూర్తి చేసి వచ్చేనెలలో పనులను ప్రారంభించేలా కార్యాచరణ రూపొందించాలని ఆదేశించారు. అసంపూర్తిగా ఉన్న 2 బిహెచ్‌కే ఇండ్లకు ఈనెల 31లోగా లబ్ధిదారులను ఎంపిక చేసి కేటాయించాలని సూచించారు. 2బిహెచ్‌కే కాలనీల్లోకరెంట్, డ్రైనేజ్, తాగునీరు, రోడ్లు వంటి కనీస సౌకర్యాలను ఆనాటి ప్రభుత్వం విస్మరించిందని తక్షణమే ఆయా కాలనీల్లో కనీస వసతుల ఏర్పాటు చేయాలని ఇందుకు అవసరమైన బ్జడెట్ ప్రతపాదనలు పంపిస్తే నిధుల మంజూరు చేస్తానని తెలిపారు. ఈ సమావేశంలో శాసనసభ్యులు కడియం శ్రీహరి, రేవూరి ప్రకాశ్‌రెడ్డి, నాగరాజు, నాయిని రాజేందర్, శాసనమండలి సభ్యులు బస్వరాజు సారయ్య, వరంగల్ మేయర్ గుండు సుధారాణి, వరంగల్, హన్మకొండ కలెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఎప్రిల్ 2,3 తేదీల్లో టెక్స్‌టైల్ కాన్ఫరెన్స్

## బ్రోచర్ ఆవిష్కరించిన మంత్రులు

**హైదరాబాద్,మార్చి10 :** హైదరాబాద్‌లో జరగనున్న 13వ ఆసియన్ టెక్స్‌టైల్ కాన్ఫరెన్స్ కు సంబంధించిన బ్రోచర్‌ను రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు ,దుద్దిళ్ల శ్రీధర్ బాబులు కలసి విడుదల చేశారు. సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ, తెలంగాణను దేశంలోనే కాక ప్రపంచ స్థాయిలో టెక్స్‌టైల్ రంగంలో ప్రధాన కేంద్రంగా అభివృద్ధి చేయడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. హైదరాబాద్‌లో జరిగే సదస్సు ద్వారా దేశీయ-అంతర్జాతీయ టెక్స్‌టైల్ పరిశ్రమల ప్రతినిధులు, పెట్టుబడిదారులు, నిపుణులు ఒకే వేదికపైకి రావడం ద్వారా తెలంగాణలో టెక్స్‌టైల్ రంగానికి మరింత ప్రోత్సాహం లభిస్తుందని పేర్కొన్నారు. అంతర్జాతీయ సమావేశాన్ని తెలంగాణ ప్రభుత్వం ఏప్రిల్ 2 మరియు 3 తేదీల్లో హైదరాబాద్‌లో లో నిర్వహించనుంది.మావేశంలో టెక్స్‌టైల్ రంగంలో సస్టైనబిలిటీ, సాంకేతికత, సరఫరా వ్యవస్థల అభివృద్ధి, గ్లోబల్ మార్కెట్ల అవకాశాలు వంటి అంశాలపై చర్చలు జరగనున్నాయి. అదనంగా, ఏప్రిల్ 4న వరంగల్‌లోని పరిశ్రమల సందర్శన కూడా నిర్వహించనున్నారు.

సమావేశం ద్వారా తెలంగాణను టెక్స్‌టైల్, అపారెల్ మరియు ఫుట్‌వేర్ తయారీకి అంతర్జాతీయ పెట్టుబడుల కేంద్రంగా నిలబెట్టాలని రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్నట్లు మంత్రి తెలియజేశారు.

# బాసర నుంచి భద్రాచలం వరకు అభివృద్ధికి ప్రణాళికలు

## గోదావరి పుష్కరాల కేబినెట్ సబ్ కమిటీ సమావేశంలో మంత్రి పొంగులేటి

**హైదరాబాద్,మార్చి10 :** వచ్చే ఏడాది జరుగనున్న గోదావరి పుష్కరాల నేపథ్యంలో బాసర నుంచి భద్రాచలం వరకు గోదావరి పరివాహక ప్రాంతంలో ఉన్న అన్ని ప్రధాన ఆలయాలు, పురాతన ఆలయాలను అభివృద్ధి చేసేలా ప్రణాళికలు తయారు చేయాలని రాష్ట్ర రెవెన్యూ హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అధికారులను ఆదేశించారు. మంత్రి శ్రీధర్ బాబు అధ్యక్షతన మంగళవారం సచివాలయంలో జరిగిన గోదావరి పుష్కరాల కేబినెట్ సబ్ కమిటీ సమావేశంలో మంత్రి పొంగులేటి మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రముఖ దేవాలయాల అభివృద్ధికి సమగ్ర రోడ్ల అనుసంధానం కల్పించే విధంగా ప్రత్యేక ప్రణాళిక రూపొందించాలని అధికారులకు సూచించారు. రాష్ట్రంలో ఉన్న ప్రముఖ దేవాలయాలను ప్రధాన రహదారులతో అనుసంధానం చేసే విధంగా ఒక సమగ్ర మాస్టర్ ఎ÷-లాన్ రూపొందించాలని మంత్రి పేర్కొన్నారు. అవసరమైన చోట రోడ్ల నిర్మాణం, అభివృద్ధి కోసం ఎంత మేర నిధులు అవసరమో ఆర్థిక పరమైన అంశాలను కూడా పరిగణనలోకి తీసుకొని ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. బాసర, భద్రాచలం, కొండగట్టు ఆంజనేయ స్వామి దేవాలయం వంటి ప్రసిద్ధ క్షేత్రాలే కాకుండా మధ్యలో ఉన్న ఇతర ప్రముఖ దేవాలయాలకు కూడా సౌకర్యవంతమైన రోడ్ల కనెక్టివిటీ కల్పించాలనే ఉద్దేశంతో ఈ ప్రణాళిక రూపొందించాలని మంత్రి తెలిపారు. ప్రధాన రహదారులతో దేవాలయాలను అనుసంధానం చేస్తూ ఒకేసారి సమగ్ర ప్రణాళిక అమలు చేసేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.బాసర దేవాలయానికి ఇప్పటికే మాస్టర్ ఎ÷-లాన్ ఆమోదం ఉన్నందున, భద్రాచలం దేవస్థానం మాస్టర్ ఎ÷-లాన్ ను కూడా ఈ కమిటీలో చర్చించి ముఖ్యమంత్రి గారి ఆమోదం తీసుకోవాలని అన్నారు.

# ప్రజాపాలనపై ప్రతినిధులకు అవగాహన

## 12న సర్పంచులు, చైర్మన్లు, మేయర్లకు శిక్షణ

## జిల్లా కలెక్టర్లతో సిఎస్ టెలి కాన్ఫరెన్స్



**హైదరాబాద్,మార్చి10 :** ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ఈనెల 12వ తేదీన సర్పంచులు, మున్సిపల్ వార్డు సభ్యులు, చైర్మన్లు, మేయర్లకు శిక్షణా కార్యక్రమం నిర్వహించ నున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేసే అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు , 99 రోజుల కార్యాచరణ ప్రణాళికపై పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణ రావు ఆదేశించారు. జూన్ 12వ తేదీ వరకు నిర్వహించే 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా ఈనెల 12న కొత్తగా ఎన్నికైన స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులకు నిర్వహించే శిక్షణా కార్యక్రమంపై నేడు జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి సమీక్షించారు. పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సంజయ్ కుమార్, మున్సిపల్ పరిపాలన కార్యదర్శి టి.కె శ్రీదేవి, సెర్ప్ సీఈఓ దివ్య, ప్రణాళికా శాఖ కార్యదర్శి గౌరవ్ ఉప్పల్ లు ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సి.ఎస్ మాట్లాడుతూ, ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు సమన్వయంతో పని చేస్తేనే ఉత్తమ ఫలితాలు వచ్చి ప్రభుత్వ కార్యక్రమాలు సమర్ధవంతంగా అమలవుతాయని రాష్ట్ర ముఖ్యమంత్రి పదే పదే ఉటంకిస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. ప్రజలకు ఏవిధంగానైతే ప్రామాణికమైన ఫలితాలు అందుతాయో, ఆ కోణంలో ఈ శిక్షణా కార్యక్రమం నిర్వహించాలని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వ ఎ÷-లాగ్ షిప్ కార్యక్రమాలు, కేంద్ర ప్రాయోజిత పథకాలు , ప్రజా ప్రతినిధుల భాగస్వామ్యం తదితర అంశాలపై స్పష్టమైన అవగాహన కలిగేలా ఉండాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 12,700 గ్రామా పంచాయతీలు, 110 మున్సిపల్ సంస్థలున్నాయని, వీటన్నింటిలో 15000 మంది ప్రజాప్రతినిధులున్నారని వివరించారు. ఈ శిక్షణ కార్యక్రమ ప్రారంభోత్సవానికి మంత్రులు, ఎం.పీ లు , ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు లను కూడా ఆహ్వానించాలని సి.ఎస్ స్పష్టం చేశారు. జిల్లా లోని వివిధ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను తెలిపే ఫోటో ప్రదర్శనను కూడా వేదిక వద్ద ఏర్పాటు చేయాలన్నారు. 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ఇప్పటి వరకు ÷ళ్లె క్లియరెన్స్, పారిశుధ్య కార్యక్రమాల నిర్వహణ విజయవంతంగా నిర్వహిస్తున్నందుకు జిల్లా కలెక్టర్లను రామకృష్ణా రావు అభినందించారు. కొత్తగా ఎన్నికైన సర్పంచులు, కౌన్సిలర్లు, కార్పొరేటర్లు, మున్సిపల్ చైర్మన్లు, మేయర్ల ప్రత్యేకంగా గుర్తింపు కార్డులు ఇవ్వాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. ఈసందర్భంగా, పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సంజయ్ కుమార్ మాట్లాడుతూ, తమ విధులు బాధ్యతలు, అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలులో సర్పంచుల పాత్ర తదితర అంశాలపై శిక్షణా కార్యక్రమం నిర్వహించాలన్నారు. మున్సిపల్ శాఖ కార్యదర్శి టి.కె శ్రీదేవి మాట్లాడుతూ, సిటిజెన్ చార్టర్, మున్సిపల్ చట్టాలు, ఎ÷-లాగ్ షిప్ ప్రోగ్రాం, అమృత్ తదితర కార్యక్రమాలపై మున్సిపల్ ప్రజాప్రతినిధులకు అవగాహన కల్పించాలన్నారు. సెర్ప్ సి.ఈ.ఓ దివ్య మాట్లాడుతూ, ఈనెల 12న ఏర్పాటు చేసే శిక్షణ కార్యక్రమానికి సంబంధించి సవివరమైన ట్రైనింగ్ మాడ్యూల్ ను ఇప్పటికే కలెక్టర్లకు పంపామని తెలిపారు.

# పర్యాటక అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి

## పర్యాటక ప్రాంతాలకు ప్రచారం కల్పించాలి

## ప్రముఖ పర్యాటక ప్రాంతాలకు వెళ్లే దారుల్లో సూచిక బోర్డులు

## పర్యాటక శాఖ బస్సులను నిరుపయోగంగా ఉంచరాదు

## స్పెషల్ ప్యాకేజీలు, ప్రత్యామ్నాయ రూట్ల ద్వారా ఆదాయాన్ని పెంచాలి

## రాష్ట్ర సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణకు ప్రాధాన్యమివ్వాలి

## పర్యాటక శాఖ సమీక్షలో మంత్రి జూపల్లి కృష్ణారావు



**హైదరాబాద్,మార్చి10 :** తెలంగాణ పర్యాటక రంగాన్ని దేశంలోనే మేటిగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు స్పష్టం చేశారు. మంగళవారం హిమాయత్ నగర్ లోని తెలంగాణ పర్యాటక అభివృద్ధి సంస్థ (టీజీటీడీసీ) కార్యాలయంలో సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, మేనేజింగ్ డైరెక్టర్ క్రాంతి వల్లూరి,ఇతర ఉన్నతాధికారులతో ఆయన సుదీర్ఘ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా పర్యాటక ప్రాంతాల అభివృద్ధి, మౌలిక సదుపాయాల మెరుగుదల, పర్యాటక ఆస్తుల వినియోగం, ప్రాచుర్యం, ప్రచారం, ఆదాయ మార్గాలు, హరిత హోటళ్ల నిర్వహణ, పెండింగ్ పనులపై అధికారులకు దిశానిర్దేశర చేశారు. ప్రధాన పర్యాటక ప్రాంతాలలో సూచిక బోర్డులు, ఫుడ్ కోర్టులు, టూరిజం సమాచార కేంద్రాలు వంటి ప్రాథమిక సౌకర్యాల స్థితిగతులపై మంత్రి సమీక్షించారు. బోటింగ్ సౌకర్యాలు, కాటేజీలు, వ్యూ పాయింట్లు, హరితహోటళ్ల నిర్వహణను మరింత మెరుగుపరచాలని అధికారులకు సూచించారు. రాష్ట్రంలో పర్యాటక రంగ అభివృద్ధికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నామని, పర్యాటకుల సంఖ్య పెరిగేలా, వారికి మరింత సౌకర్యాలు కల్పించేలా ప్రణాళికలు రూపొందించాలని అన్నారు. ప్రపంచ పర్యాటక ముఖ చిత్రంలో తెలంగాణ కీలక స్థానంలో ఉండాలనే సీయం రేవంత్ రెడ్డి అకాంక్షలకు అనుగుణంగా పర్యాటక రంగ అభివృద్ధి, బ్రాండింగ్, ప్రమోషన్, ప్రచారం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. ÷ూష్ట్రంలో పర్యాటక రంగాన్ని మరింత అభివృద్ధి చేసి తెలంగాణను ఆకర్షణీయమైన టూరిజం గమ్యస్థానంగా తీర్చిద్దేందుకు అధికారులు చిత్తశుద్ధితో పని చేయాలని చెప్పారు. పర్యాటక ప్రచారంపై ఆయా రాష్ట్రాలు అవలంభిస్తున్న విధానాలను అధ్యయనం చేసి వాటికి ధీటుగా మన పర్యాటక ప్రాంతాలకు ప్రచారం కల్పించాలని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రముఖ పర్యాటక ప్రదేశాలకు పర్యాటకులు సులభంగా చేరుకునేలా సూచిక బోర్డులను (డైరెక్షన్ సైనేజ్) ఏర్పాటు చేయాలని, సాధ్యమైనంత త్వరగా వీటిని పూర్తి చేయాలన్నారు. కేవలం దారి చూపడమే కాకుండా, ఆయా ప్రాంతాల చరిత్ర, ప్రాధాన్యతను బోర్డులపై క్లుప్తంగా వివరించాలని తెలిపారు. రాష్ట్ర సంస్కృతి, సంప్రదాయాలను కాపాడటంతో పాటు, కళాకారులను ప్రోత్సహించేందుకు పర్యాటక కేంద్రాల్లో ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టాలి. మన కళలు, మన భాష, మన సంస్కృతి మన అస్తిత్వానికి ప్రతీకలు. వాటిని పరిరక్షించుకుంటూ భావితరాలకు అందించేందుకు కృషి చేయాలి. కళాకారులకు తగిన గుర్తింపు, ఆర్థిక చేయూత అందించే దిశగా చర్యలు ఉంటాడాలి. ప్రసిద్ధ ప్రదేశాల్లో హంపి థియేటర్లు నిర్మించాలని మంత్రి జూపల్లి పేర్కొన్నారు. ఇప్పటికే కొన్ని ప్రాంతాల్లో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అధికారులు ఈ సందర్భంగా మంత్రికి వివరించారు. పర్యాటక శాఖ ఆద్వర్యంలో ఆయా రూట్లలో నడుస్తున్న బస్సుల వివరాలను, ఆదాయంపై మంత్రి ఆరా తీశారు. తిరుమల శ్రీవారి దర్శనం కోసం పర్యాటక ప్యాకేజీలను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రద్దు చేయడంతో గణనీయంగా ఆదాయం తగ్గిందని మంత్రికి అధికారులు సర్ది చెప్పే ప్రయత్నం చెప్పగా మంత్రి అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కోట్లాది రూపాయలు ఖర్చు పెట్టి బస్సులను కొనుగోలు చేశామని, వాటిని నిరుపయోగంగా ఉంచడం వల్ల ఆదాయం కోల్పోవాల్సి వస్తుందని, స్పెషల్ ప్యాకేజీలు, ఇతర ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషించి, ఆదాయాన్ని పెంచుకోవాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రాయోజిత పథకాల ద్వారా చేపట్టిన సుమారు 84 పనుల పురోగతిపై ప్రాజెక్ట్ ల వారీగా సమీక్ష నిర్వహించారు. పరిపాలనాపరమైన అనుమతులు మంజూరై... ఇంకా టెండర్ల దశలో ఉన్న, పనులు ప్రారంభం కాని వాటిపై ఆరా తీశారు. ప్రభుత్వ అనుమతుల వచ్చిన వెంటనే టెండర్లు పిలచి, త్వరితగతిన పనులు ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకోవాలని, పనుల పురోగతిని పర్యవేక్షించేందుకు ప్రధాన కార్యాలయం నుంచి రోజువారీ నివేదిక తెప్పించుకోవాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. పనులను మరింత వేగవంతం చేయాలని అన్నారు. నిర్లక్ష్యం వహించే అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అంతేకాకుండా నిరర్ధకంగా ఉన్న పర్యాటక స్థలాలను వినియోగంలోకి తెచ్చి ఆదాయాన్ని సమకూర్చుకునే మార్గాలను అన్వేషించాలని, దీనికి సంబంధించి ప్రణాళికలు రూపొందించాలని చెప్పారు. ఆ స్థలాల్లో పర్యాటకులకు హోటల్స్ నిర్మాణం, ఆతిధ్యం, వెల్నెస్ సెంటర్, అమ్యూస్మెంట్ పార్క్ వంటి ఏర్పాటుకు ఉన్న అవకాశాలు, సాధ్యసాధ్యాలను పరిశీలించాలని సూచించారు.

# పక్కాగా రైతుల భూ హక్కుల నమోదు

## భూభారతి రీ సర్వేపై అదనపు కలెక్టర్

**మెదక్,మార్చి10 :** రైతుల భూ హక్కులను పక్కాగా నమోదు చేసి భూ వివాదాలకు ముగింపు పలికే లక్ష్యంతో భూ రీ సర్వే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు మెదక్ జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ తెలిపారు. మంగళవారం రామాయంపేట మండలంలోని అక్కన్నపేట గ్రామంలో నిర్వహించిన భూభారతి రీ సర్వే అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ.. సుమారు వందేళ్ల క్రితం నిజాం ప్రభుత్వ కాలంలో 35 నుంచి 40 సంవత్సరాలపాటు శ్రమించి భూముల నక్షాలను రూపొందించారని తెలిపారు. అప్పటి నుంచి కొన్ని గ్రామాల్లో భూ నక్షాలలో సమస్యలు తలెత్తాయని పేర్కొన్నారు. వాటిని పరిశీలించి పరిష్కరించేందుకే భూ రీ సర్వే కార్యక్రమాన్ని శాస్త్రీయంగా అమలు చేస్తున్నామని చెప్పారు. రీ సర్వే ద్వారా ప్రతీ భూ కమతాన్ని ఆన్లైన్ డిజిటలైజేషన్లో నమోదు చేసి భూధార్ కార్డులను అందజేస్తామని తెలిపారు. భూమి ప్రతీ రైతుకు ఒక సెంటిమెంట్ అని, భూమి కోసం రైతులు ఎంతగానో కష్టపడుతుంటారని పేర్కొన్నారు. భూ సమస్యలు లేకుండా చేయడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. మెదక్ జిల్లాలో 24 గ్రామాల్లో భూ రీ సర్వేను శాస్త్రీయంగా నిర్వహించి రైతుల భూ హక్కులను పరిరక్షిస్తామని తెలిపారు. రీ సర్వే పూర్తయ్యాక విదేశాల్లో ఉన్న వారు సైతం తమ భూములను ఆ÷-లనైన్ ద్వారా సులభంగా పరిశీలించుకునే అవకాశం ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో మెదక్ ఆర్డీఓ రమాదేవి, ఏడీ ల్యాండ్ సర్వే కిషన్, డీపీఆర్వో రామచంద్రరాజు, తహసీల్దార్ రజినీ, ఎంపీడీవో, గ్రామ సర్పంచ్ అనిల్, ఉప సర్పంచ్ ప్రసాద్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# రంగానాయక్ సాగర్‌పై ఎందుకీ తాత్సారం

## ఆందోళన చేస్తున్న రైతుల అరెస్ట్ దుర్మార్గం

## మండిపడ్డ కేంద్రమంత్రి బండి సంజయ్

**హైదరాబాద్,మార్చి10 :** రాజన్న సిరిసిల్ల జిల్లాలో రంగనాయక్ సాగర్ కెనాల్ పనులు పూర్తి చేయాలంటూ నిరసనకు దిగిన రైతులను అరెస్ట్ చేయడాన్ని కేంద్రమంత్రి బండి సంజయ్ ఖండించారు. సమస్యలపై ఆందోళన చేస్తే అరెస్ట్ చేస్తారా అని ప్రశ్నించారు. ఇదేనా ప్రజాప్రభుత్వం తీరు అంటూ విమర్శలు గుప్పించారు. మంగళవారం కేంద్రమంత్రి మీడియాతో మాట్లాడుతూ.. ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని రైతులు నిరసన చేస్తే వారిని అరెస్ట్ చేస్తారా అంటూ మండిపడ్డారు. రంగనాయక్ సాగర్ నుంచి పెద్దలింగాపూర్, తంగళ్లపల్లి మండలానికి నీళ్లిచ్చే కాలువ పనులను ఎందుకు పూర్తి చేయడం లేదని కేంద్రమంత్రి ప్రశ్నించారు. రూ.3 కోట్ల నిధులు విడుదలయ్యాయని స్థానిక ఎమ్మెల్యే ప్రకటించి ఏడాది దాటినా పనులు ఎందుకు ప్రారంభించలేదని అడిగారు. కాలువ పనులు పూర్తి చేసి ఉంటే 9,500 ఎకరాలకు సాగునీరు అందేదని ఆయన స్పష్టం చేశారు. అధికారంలో ఉన్నన్నాళ్లు రంగనాయక్ సాగర్ ద్వారా సిరిసిల్ల జిల్లాకు నీరివ్వని కేటీఆర్ రైతు ద్రోహి అని బండి సంజయ్ ఆరోపించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పాలకుల వైఫల్యాల వల్ల రైతులు వరుసగా పంటలు నష్టపోతున్నారని కేంద్రమంత్రి అన్నారు. తక్షణమే పనులు ప్రారంభించకపోతే ఆయా ప్రాంత రైతులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని ఆయన హెచ్చరించారు. న్యాయం చేయాలని అడిగిన రైతులను అరెస్ట్ చేయడం అన్యాయమన్నారు. రైతులకు సంఘీభావం తెలిపిన బీజేపీ జిల్లా అధ్యక్షులు గోపీ సహా పార్టీ నాయకులను స్టేషన్‌కు తరలించడం అక్రమమని కేంద్రమంత్రి తీవ్రంగా మండిపడ్డారు. రైతులపై కేసులు నమోదు చేస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. తక్షణమే రైతులను, బీజేపీ నేతలను బేషరతుగా విడుదల చేయాలన్నారు. రంగనాయక్ సాగర్ 11వ ప్యాకేజీ నుంచి ఎల్ఎం 4, ఎల్ఎం 6 ద్వారా కాలువ పనులను పూర్తి చేయాలని కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ డిమాండ్ చేశారు.

# లక్షల గొంతుకల పోరాటం.. 15 ఏళ్ల కిందటి ఉద్యమ ఘట్టం

## మిలియన్ మార్చ్‌ను స్మరించుకున్న కేటీఆర్

**హైదరాబాద్ :** తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన ఉద్యమంలో కీలక ఘట్టమైన 'మిలియన్ మార్చ్'కు నేటితో 15 సంవత్సరాలు పూర్తయ్యాయి. ఈ చారిత్రక సందర్భాన్ని పురస్కరించుకుని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఆనాటి ఉద్యమ స్ఫూర్తిని గుర్తుచేసుకున్నారు. తెలంగాణ ఉద్యమాన్ని ఉవ్వెత్తున ఎగసేలా చేసిన అద్భుత పోరాట రూపాల్లో ఇదొకటని ఆయన పేర్కొన్నారు. ఆయన 'ఎక్స్' వేదికగా స్పందిస్తూ.. 2011 మార్చి 10న జరిగిన మిలియన్ మార్చ్‌ను స్మరించుకున్నారు. "స్వరాష్ట్ర సాధన కోసం ట్యాంక్‌బండ్‌పై యావత్ తెలంగాణ ప్రజలు ఏకమై గర్జించి నేటికి 15 ఏళ్లు. నిర్బంధాలు, దిగ్బంధాలు, అడ్డంకులు, బ్యారికేడ్లు, ఇనుపకంచెలు ఏవీ తెలంగాణ ఉద్యమకారుల స్ఫూర్తిని దెబ్బతీయలేకపోయాయి" అని కేటీఆర్ తన పోస్టులో రాసుకొచ్చారు. స్వరాష్ట్రం కోసం లక్షల గొంతుకలు ట్యాంక్‌బండ్‌పై ఏకమై నినదించిన అద్భుత పోరాటానికి నేటితో 15 ఏళ్లు పూర్తయ్యాయని తెలిపారు. ఈ సందర్భంగా కేటీఆర్ తన పోస్టుకు ఆనాటి మిలియన్ మార్చ్‌కు సంబంధించిన కొన్ని ఫొటోలను జతచేశారు. "తెలంగాణ అమరవీరులకు జోహార్లు, జై తెలంగాణ" అంటూ తన పోస్టులో రాసుకొచ్చారు.

# ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రభాకర్‌రావుకు ఊరట

## అరెస్టు నుంచి మినహాయిస్తూ సుప్రీం ఉత్తర్వులు

**హైదరాబాద్,మార్చి10 :** ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రభాకర్‌రావుకు అరెస్టు నుంచి మినహాయింపు లభించింది. ప్రభాకర్‌రావుకు అరెస్టు నుంచి మినహాయింపు ఇస్తూ సుప్రీంకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. ప్రభాకర్‌రావు దర్యాప్తునకు సహకరించాల్సిందేనన్న జస్టిస్ నాగరత్న ధర్మాసనం సాక్ష్యాలు, ఆధారాలు ట్యాంపర్ చేస్తే ముందస్తు బెయిల్ రద్దు అవుతుందన్న సుప్రీంకోర్టు తెలిపింది. సాక్షులను ప్రభావితం చేస్తే ముందస్తు బెయిల్ రద్దు అవుతుందని ట్రయల్ కోర్టు అనుమతి లేకుండా ఎక్కడికి వెళ్లకూడదని ధర్మాసనం పేర్కొంది. గతంలో సుప్రీంకోర్టు ఆదేశాల నేపథ్యంలో ప్రభాకర్‌రావు గత డిసెంబర్ నెలలో సిట్ ఎదుట లొంగిపోయారు. ఆయన్ని కస్టోడియల్ ఇంటరాగేషన్ చేసేందుకు సిట్‌కు సుప్రీంకోర్టు అనుమతించిన నేపథ్యంలో జూబ్లీహిల్స్‌లోని సిట్ కార్యాలయానికి చేరుకున్నారు. హైదరాబాద్ పోలీస్ జాయింట్ కమిషనర్ తఫ్సీర్ ఇక్బాల్, దర్యాప్తు అధికారి వెంకటగిరి విచారించారు. ప్రభాకర్ రావు వినియోగించిన జీ-మెయిల్, ఐ క్లౌడ్ ఖాతాల సమాచారం గురించి పలు ప్రశ్నలు అడిగినట్లు తెలిసింది. సుప్రీంకోర్టు ఆదేశాల నేపథ్యంలో ప్రభాకర్‌రావును గత డిసెంబర్ నెల 19 వరకు పోలీస్ కస్టడీలోనే ఉంచి విచారించారు. సిట్ కార్యాలయంలో అందుకు అవసరమైన ఏర్పాట్లు చేశారు. సిట్ విచారణలో తన సెల్‌ఫోన్, ల్యాప్‌టాప్‌ల్లాంటి డివైజ్‌ల పాస్‌వర్డ్‌లు తనకు గుర్తు లేవని ప్రభాకర్‌రావు చెప్పడంతో సుపరిచితమైన పది ఆప్షన్లను ఎంచుకొని పాస్‌వర్డ్‌లను గుర్తించాలని అప్పట్లో సుప్రీంకోర్టు ఆయనకు స్పష్టం చేసింది. ఆ ప్రయత్నంలోనే ప్రభాకర్‌రావు కొన్ని పాస్‌వర్డ్‌లను చెప్పడంతో ఆయా డివైజ్‌లను తెరిచి ఎఫ్?ఎస్?ఎల్?లో డేటాను రిట్రీవ్ చేయడంపై సిట్ దృష్టి సారించింది. వాటిల్లోని డేటాను తొలగించినట్లు ఎఫ్?ఎస్?ఎల్? విశ్లేషణలో తేలింది. అదే విషయమై నాడు సిట్ ప్రశ్నిస్తే డివైజ్‌ల్లోని తన వ్యక్తిగత సమాచారాన్ని మాత్రమే తొలగించానని ప్రభాకర్‌రావు వెల్లడించినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో ఆయన వాంగ్మూలంలో వాస్తవమెంత అని తెలుసుకునేందుకు జీ-మెయిల్, ఐ క్లౌడ్ ఖాతాలను లోతుగా విశ్లేషించడంపై సిట్ దృష్టి సారించినట్లు తెలుస్తోంది.

# కన్నకొడుకును అమ్ముకున్న దంపతులు

## కామారెడ్డికి చెందిన దంపతుల కొనుగోలు

## ఆరా తీయడంతో వెలుగులోకి అమ్మకం వ్యవహారం

**మెదక్,మార్చి10 :** జిల్లాలో దారుణం జరిగింది. డబ్బుల కోసం పుట్టిన వారం రోజులకే కన్న కొడుకును తల్లిదండ్రులు అమ్ముకున్నారు. హవేలీఘనాపూర్ మండలం లింగసానిపల్లి తండాకు చెందిన ఓ గిరిజన మహిళ గత నెల 10వ తేదీన పండంటి మగబిడ్డకు జన్మనిచ్చింది. అయితే డబ్బులు అవసరం కావడంతో వారం రోజులకే ఆ బిడ్డను కామారెడ్డి జిల్లాక చెందిన దంపతులకు అమ్మేశారు. అయితే, అంగన్‌వాడీ కేంద్రం నుంచి గుడ్లు, ఆహారం తీసుకోవడానికి గిరిజన మహిళ వెళ్లకపోవడంతో ఆరా తీసేందుకు అంగన్‌వాడీ ఉపాధ్యాయురాలు వారింటికి వెళ్లింది. అయితే ఇంటికి తాళం వేసి ఉండటంతో అనుమానం వచ్చి ఐసీడీఎస్ అధికారులకు ఫిర్యాదు చేసింది. ఈ క్రమంలో విచారణ చేపట్టిన ఐసీడీఎస్ అధికారులు.. సదరు గిరిజన దంపతులను వేరే గ్రామంలో గుర్తించారు. వారిని పట్టుకుని బిడ్డ ఏదని ప్రశ్నించగా.. కామారెడ్డికి చెందిన దంపతులకు బిడ్డను రూ.1.7 లక్షలకు అమ్మేసినట్లు వెల్లడించారు. దీంతో వారిని తీసుకెళ్లి హవేలీఘనాపూర్ పోలీసులకు అప్పగించారు.

# న్యాయవ్యవస్థ అవినీతి పాఠ్యాంశం తొలగించాం

## పుస్తకాన్ని అందుబాటులో లేకుండా చేశాం

## సుప్రీం కోర్టుకు ఎన్‌సిఇఆర్‌టి బహిరంగ క్షమాపణలు

**న్యూఢిల్లీ,మార్చి10 :** 8వ తరగతి సోషల్ పాఠ్యపుస్తకంలో వివాదాస్పద అధ్యాయంపై 'నేషనల్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషనల్ రీసెర్చ్ అండ్ ట్రైనింగ్ ఎన్‌సిఇఆర్‌టి మంగళవారం సుప్రీంకోర్టుకి బహిరంగ క్షమాపణలు తెలిపింది. న్యాయవ్యవస్థలో 'అవినీతి'గురించి పాఠ్యపుస్తకంలో ప్రస్తావించడంపై సుప్రీంకోర్టు రెండు వారాల క్రితం ఎన్‌సిఇఆర్‌టిని మందలించిన సంగతి తెలిసిందే. ఈ అధ్యాయంపై సుమోటోగా కేసు నమోదు చేసిన సుప్రీంకోర్టు.. పాఠ్యపుస్తకాన్ని ఉపసంహరించుకోవాలని ఆదేశించింది. దీంతో ఎన్‌సిఇఆర్‌టి మంగళవారం ఒక ప్రకటన విడుదల చేసింది. ఎన్‌సిఇఆర్‌టి డైరెక్టర్ , సభ్యులు పుస్తకంలో ప్రకటించిన అధ్యాయానికి బేషరతుగా, తగిన అర్హతతో కూడిన క్షమాపణలు చెబుతున్నాం. మొత్తం పుస్తకం ఉపసంహ రించబడింది. అందుబాటులో లేదని పేర్కొంది. ఈ కారణంగా కలిగిన అసౌకర్యానికి చింతిస్తున్నాం. సభ్యుల అవగాహనకు అభినందిస్తున్నాం అని పేర్కొంది. విద్యా సమాచారంలో ఖచ్చితత్వం, సున్నితత్వం మరియు బాధ్యతతో కూడిన అత్యున్నత ప్రమాణాలను నిర్వహించడానికి ఎన్‌సిఇఆర్‌టి కట్టుబడి ఉందని పేర్కొంది. వివరాల్లోకి వెళితే.. జాతీయ విద్యా పరిశోధన శిక్షణ మండలి ఎన్‌సీఈఆర్‌టీ 8వ తరగతి సాంఘిక శాస్త్రం పాఠ్యపుస్తకంలో 'న్యాయవ్యవస్థలో అవినీతి'ని పాఠ్యాంశంగా చేర్చుటం దేశ వ్యాప్తంగా తీవ్ర చర్చకు దారి తీసిన సంగతి తెలిసిందే. ఆ పుస్తకంపై దేశ అత్యున్నత న్యాయ స్థానం సుప్రీంకోర్టు బ్లాంకెట్ బ్యాన్ విధించిన రెండు వారాల తర్వాత ఈ వివాదంపై ఎన్‌సీఈఆర్‌టీ స్పందించింది. సోమవారం బహిరంగ క్షమాపణలు చెప్పింది. పుస్తకం మొత్తాన్ని ఉ పసంహరించుకున్నామని వెల్లడించింది. ఈ మేరకు ఓ ప్రకటన విడుదల చేసింది. ప్రస్తుతం ఆ పుస్తకాన్ని పూర్తిగా ఉపసంహరించుకోవడం జరిగింది. అది ఇప్పుడు అందుబాటులో లేదు' అని స్పష్టం చేసింది. పాఠ్యాంశంపై సుప్రీంకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేసింది. ఆ పాఠ్యాంశాన్ని న్యాయ వ్యవస్థపై ప్రణాళికాబద్ధమైన, లోతైన దాడిగా ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ అభివర్ణించారు. న్యాయవ్యవస్థ ప్రతిష్టను దెబ్బతీసేందుకు ఈ భూమిపై ఎవరినీ అనుమతించ నని తేల్చి చెప్పారు. బుక్‌పై నిషేధం విధించారు. అన్ని కాపీలను సీజ్ చేయాలని అధికారులను ఆదేశించారు. అంతేకాదు.. ఆన్‌లైన్ ద్వారా పుస్తకం మొత్తం లేదా దాని భాగాలను షేర్ చేయటంపై కూడా చీఫ్ జస్టిస్ నిషేధం విధించారు. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వానికి, ఎన్‌సీఈఆర్‌టీ ఛైర్మన్‌కు నోటీసులు జారీ చేశారు.

# ఇరాన్ యుద్ధ ప్రభావంతో ధరల మోత

## గ్యాస్ ధరలు పెరగడంతో పెట్రో ధరలపై ఆందోళన

## ఇప్పటికిప్పుడు ప్రమాదం లేదని వెల్లడించిన కేంద్రం

**న్యూఢిల్లీ,మార్చి10 :** పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు మనదేశ నిత్యావసరాలపై తీవ్ర ప్రభావం చూపించబోతున్నట్టు వార్తలు వస్తున్నాయి. ముఖ్యంగా పెట్రోల్, గ్యాస్, ఎరువుల దిగుమతులకు ఆటంకం ఏర్పడడంతో, అతి త్వరలోనే వీటి నిల్వలు నిండుకుంటాయని భయాందోళనలు వ్యక్తమవుతున్నాయి. ఇదే సంర్భంలో గ్యాస్ ధరలు పెరిగాయి. అలాగే పెట్రో ధరలు పెరుగాయని అంటున్నారు. వీటి ప్రభావంతో నిత్యాసవరాలు కూడా పెరగక తప్పేలా లేదు. ఈ నేపథ్యంలో కేంద్రం స్పందించింది. ముఖ్యంగా పెట్రోల్ ధరలు పెరుగుతాయనే వార్తలను ఖండించింది. కొంతపాలం పాటు నష్టాలను చమురు కంపెనీలు భరిస్తాయని వెల్లడించింది. రాబోయే 6 నుంచి 8 వారాల వరకు ముడి చమురు, శుద్ధి చేసిన పెట్రోల్ నిల్వలు ఉన్నాయని కేంద్రం వెల్లడించింది. అలాగే ఎల్పీజీ సిలిండర్ల నిల్వలు కూడా ప్రస్తుతానికి సరిపోతాయని పేర్కొంది. అయితే గ్యాస్ సిలిండర్ల బుకింగ్ వ్యవధిని 25 రోజులకు పెంచుతూ నిర్ణయం తీసుకుంది. ఇంతకు ముందు ఈ వ్యవధి 21 రోజులు ఉండేది. మనదేశంలో సగటున ఒక కుటుంబం ఏడాదికి 7 నుంచి 8 సిలిండర్లను మాత్రమే వినియోగిస్తున్నట్టు కేంద్రం పేర్కొంది. లాగే రాబోయే ఖరీఫ్ సీజన్‌కు సరిపడా ఎరువులు కూడా అందుబాటులో ఉన్నాయని ఫెర్టిలైజర్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా వెల్లడించింది (ఈ।సబిత్తి÷తిళి।స ÷ఔసతిఇ।బ ఎనిటతిజీ). అయితే ప్రస్తుత భౌగోళిక ఉద్రిక్తతలు, గ్యాస్ సరఫరాలో కోత యూరియా ఉత్పత్తులపై ప్రభావం చూపించే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేసింది. ప్రస్తుతం 177.31 లక్షల టన్నుల ఎరువులు నిల్వలున్నట్టు తెలిపింది. వాటిల్లో 59.30 లక్షల టన్నుల యూరియా, 25.13 లక్షల టన్నుల డీఏపీ, 55.87 లక్షల టన్నుల ఎన్‌పీకేఎస్ నిల్వలున్నాయని పేర్కొంది.

# త్వరలోనే ఇరాన్ యుద్ధం ముగుస్తుంది

## ట్రంప్ సంచలన ప్రకటన

**వాషింగ్టన్,మార్చి10 :** ఇరాన్‌పై యుద్ధం కొనసాగుతుందని,వెనక్కి తగ్గేది లేదన్న ట్రంప్ కొంత మెత్త బడ్డారు. వెనక్కి తగ్గుతున్నట్లుగా కనిపిస్తున్నారు. ఇరాన్ కూడా గట్టి హెచ్చరికలు చేయడంతోనో ఏమో యుద్దానికి త్వరలోనే ముగింపు దొరుకుతుందని అన్నారు. ఇరాన్ యుద్ధం త్వరలోనే ముగుస్తుందని, చమురు ధరలు కిందకు దిగి వస్తాయని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పేర్కొన్నారు. ఇరాన్ విషయంలో తాము నిర్దేశించుకున్న లక్ష్యాలను సాధించడానికి చేరువలో ఉన్నామని, ఇరాన్‌పై దాడిని, మధ్యప్రాచ్యంలోని చెడును వదిలించడానికి అమెరికా చేసిన విహారయాత్రగా ట్రంప్ అభివర్ణించారు. ఆ విహారయాత్ర స్వల్పకాలికంగానే ఉంటుందని తెలిపారు. మియామి గోల్ఫ్ క్లబ్‌లో రిపబ్లికన్ చట్ట సభ్యులతో జరిగిన సమావేశంలో ట్రంప్ ప్రసంగించారు. 'ఇరాన్ యుద్ధం ఈ వారంలోనే ముగుస్తుందా' అనే ప్రశ్నకు ట్రంప్ స్పందిస్తూ.. 'లేదు. కానీ త్వరలోనే ముగుస్తుంది' అని జవాబిచ్చారు. 'మా సైనిక లక్ష్యాన్ని పూర్తి చేసే దిశగా పెద్ద అడుగులు వేస్తున్నాం. ఇరాన్‌లోని బలగాలను పూర్తిగా తుడిచిపెట్టేశాం. అంతర్జాతీయ చమురు సరఫరాకు అంతరాయం కలిగిస్తే ఉ పేక్షించేది లేదు. అలా చేస్తే ఇరాన్‌ను పూర్తిగా ధ్వంసం చేస్తాం' అని ట్రంప్ హెచ్చరించారు. మెరికా, ఇజ్రాయెల్‌పై దాడిని పొడిగించేందుకు ఇరాన్‌కు తగినంత సామర్థ్యం లేదు కాబట్టి, యుద్ధం త్వరలోనే ముగిసిపోతుందని ట్రంప్ పేర్కొన్నారు. అమెరికా-ఇజ్రాయెల్ దాడిలో ఇరాన్ సుప్రీం లీడర్ అయతొల్లా అలీ ఖమేనీ మరణించడంతో ఆయన వారసుడిగా మొజ్తాబా ఖమేనీ ఎంపికైనట్టు వార్తలు వస్తున్నాయి. ఇరాన్ నూతన సుప్రీం లీడర్‌గా మొజ్తాబాను ఎంపిక చేయడం పట్ల తాను చాలా నిరాశ చెందానని, అయితే కొత్త సుప్రీం లీడర్‌పై దాడి చేసే ఉద్దేశం తనకు లేదని ట్రంప్ తెలిపారు.

# మంత్రి పొంగులేటితో వేం నరేందర్ భేటీ

**హైదరాబాద్,మార్చి10 :** రాజ్యసభ సభ్యునిగా ఎన్నికైన వేం నరేందర్ రెడ్డి మంగళవారం రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార, పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాజ్యసభ సభ్యునిగా ఎన్నికైన వేం నరేందర్ రెడ్డికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ప్రజాసేవలో ఆయనకు ఉన్న అనుభవం, నిబద్ధత మరియు అంకితభావం తెలంగాణ గళాన్ని దేశ రాజధానిలో బలంగా వినిపించడానికి ఎంతో దోహదపడతాయని మంత్రి ఆకాంక్షించారు. ÷ూజ్యసభలో ఆయన పార్లమెంటరీ ప్రస్థానం విజయవంతంగా సాగుతూ, ప్రజలకు మరింత సేవ చేసే అవకాశం కలగాలని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు.

# దేశీయంగా 10శాతం ఎల్పీజీ ఉత్పత్తి పెంపు

## గ్యాస్ కంపెనీలకు కేంద్రం ఆదేశం

## పెట్రో కంపెనీలతో కమిటీ ఏర్పాటు

## కృత్రిమ కొరత సృష్టిస్తే అత్యవసర చట్టం ప్రయోగం

## కేంద్రమంత్రులతో ప్రధాని మోడీ అత్యవసర భేటీ

## పెట్రో, గ్యాస్ నిల్వలు, సరఫరాలపై సమీక్ష





**న్యూఢిల్లీ,మార్చి10 :** దేశవ్యాప్తంగా ఎల్పీజీ గ్యాస్ కొరత పెరుగుతున్న నేపథ్యంలో, కేంద్ర పెట్రోలియం శాఖ రంగంలోకి దిగింది. గ్యాస్ ఉత్పత్తిని తక్షణమే పెంచాలని ప్రభుత్వ, ప్రైవేట్ రంగ ఇంధన కంపెనీలకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. కనీసం 10శాతం గ్యాస్ ఉత్పత్తిని పెంచాలని కేంద్రం ఆదేశించింది. ముఖ్యంగా అంతర్జాతీయ పరిణామాల వల్ల సరఫరాలో ఏర్పడిన ఆటంకాలను అధిగమించి, దేశీయ అవసరాలకు తగినంత స్టాక్ అందుబాటులో ఉంచాలని ప్రభుత్వం సూచించింది. సామాన్య ప్రజలకు వంట గ్యాస్ ఇబ్బందులు కలగకుండా చూడటమే ఈ నిర్ణయం వెనుక ఉన్న ప్రధాన ఉద్దేశ్యం. ఇరాన్ యుద్ధం భారత్‌లో చమురు ఆందోళనలు రేకెత్తిస్తోంది. దేశ ప్రజలకు ఇంధన, గ్యాస్ కొరత ఏర్పడకుండా కేంద్రం చర్యలు తీసుకుంటుంది. ఈ క్రమంలోనే మంగళవారం ప్రధాని నరేంద్రమోదీ కీలక భేటీ నిర్వహించారు. విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్, పెట్రోలియం శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పురితో చర్చలు జరిపారు. ఎల్పీజీ ఉత్పత్తులు, సరఫరాపై సమీక్ష జరిపారు. ఇరాన్ యుద్ధం సామాన్యులపై ప్రభావం చూపకూడదని ప్రధాని మోదీ మంత్రులకు తెలిపారు. అలాగే యుద్ధంతో ఉత్పన్నమయ్యే అంతరాయాల గురించి చర్చించారని జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. మరోవైపు పరిశ్రమల నుంచి గ్యాస్‌ను మళ్లించడం ద్వారా ప్రజలకు గ్యాస్ కొరత ఏర్పడకుండా చర్యలు తీసుకుంటున్నారు. గతంలో ఇరవై ఒక్క రోజుల తర్వాత బుకింగ్‌లు జరిగేవి, ఇప్పుడు25 రోజులకు పొడిగిస్తూ కేంద్రం నిర్ణయం తీసుకుంది. అలానే ఎల్పీజీ ఉత్పత్తిని 10 శాతం పెరిగిందని కేంద్ర వర్గాలు తెలిపాయి. ఇజ్రాయెల్-అమెరికా, ఇరాన్ యుద్ధంతో హర్మూజ్ జలసంధి నుంచి నౌకల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. దీంతో పెట్రోల్, డీజిల్, గ్యాస్‌కు కృత్రిమ కొరత కలగకుండా కేంద్రం ఎసెన్షియల్ కమోడిటీస్ యాక్ట్ ప్రయోగించింది. బ్లాక్ మార్కెటింగ్, నిల్వలను నియంత్రించే ఉద్దేశంతో పెట్రోలియం శాఖ ఈ నిర్ణయం తీసుకుంది. గతంలో దాదాపు రెండున్నర లేదా మూడు రోజుల్లో వినియోగదారులకు గ్యాస్ సరఫరా జరిగేది, ప్రస్తుత పరిస్థితుల్లో కూడా అదే సమయం పడుతుందని వర్గాలు తెలిపాయి. అన్ని శుద్ధి కర్మాగారాలు పూర్తి సామర్థ్యంతో పనిచేస్తున్నాయి, దేశవ్యాప్తంగా ప్రతిరోజూ దాదాపు 60 లక్షల సిలిండర్లు సరఫరా అవుతున్నాయని కేంద్ర వర్గాలు చెబుతున్నాయి. దేశంలో ఎల్పీజీ కొరత లేదని, సరఫరాను స్థిరీకరించామని కేంద్ర ప్రభుత్వవర్గాలు వెల్లడించాయి. వాణిజ్య సిలిండర్ల కొరత కారణంగా దేశంలో పలు హోటళ్లు, రెస్టారంట్లు మూతపడినట్లు వార్తలు వచ్చిన సంగతి తెలిసిందే. ఈ ఆందోళనల నేపథ్యంలో కేంద్రం నుంచి స్పందన వచ్చింది. ప్రభుత్వ ఆదేశాలను అనుసరించి రిఫైనరీలు ఎల్పీజీ ఉత్పత్తిని 10శాతం మేర పెంచాయని పేర్కొన్నాయి. కృత్రిమ కొరతను నిరోధించేందుకు పలు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపాయి. ఎల్పీజీ సరఫరా విషయంలో సమస్యలను అర్థం చేసుకునేందుకు చమురు మార్కెటింగ్ కంపెనీలు వివిధ రెస్టారంట్ అసోసియేషన్లతో మాట్లాడుతాయి. ఇందుకోసం ఐఓసీ, హెచ్‌పీసీఎల్, బీపీసీఎల్‌కు చెందిన ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లతో ఓ కమిటీ ఇప్పటికే ఏర్పాటైంది. హోటళ్లు, రెస్టారంట్ల అవసరాలకు తగ్గట్టుగా కమిటీ సరఫరాకు ప్రాధాన్యత ఇస్తుంది. అలాగే కొన్నిరోజుల వ్యవధిలోనే దేశీయ ఎల్పీజీ ఉత్పత్తి 10 శాతం మేర పెరిగింది. ఎల్పీజీ, ఎల్ఎన్జీ కన్‌సైన్‌మెంట్ వివిధ వనరుల నుంచి వస్తోంది. కొత్త కన్‌సైన్‌మెంట్ కూడా వచ్చే అవకాశం ఉంది. పెట్రోలియం ఉత్పత్తుల విషయంలో మనం గతంలో సంక్షోభ పరిస్థితులు ఎదుర్కొన్నాం కానీ.. ఇప్పుడు అలాంటివి ఏమీ లేవు. ఇరాన్-ఇజ్రాయెల్ ఘర్షణకు ముందువలే భారత రిఫనరీలు పూర్తి సామర్థ్యంతో నడుస్తున్నాయి. మన ముడిచమురు దిగుమతుల్లో 70 శాతం హర్మూజ్ జలసంధి నుంచి కాకుండా ఇతర వనరుల నుంచి సమకూరుతున్నాయి. ఇక సంక్షోభం తర్వాత ఇతర దేశాల కంటే మనమే మెరుగ్గా మనం కోలుకుంటాం. అంతేగాకుండా శుద్ధిచేసిన చమురు ఎగుమతులను నియంత్రించడంపై ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని కేంద్ర ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి.

# లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లాపై అవిశ్వాసం

## జగదంబికా పాల్ ప్రత్యేక స్పీకర్‌గా విధులు

## చర్చను ప్రారంభించిన కాంగ్రెస్ ఎంపి జావెద్

## విపక్ష నేతను అవమానిస్తూ మాట్లాడేందుకు నిరాకరించారని ఆరోపణ

## కాంగ్రెస్ సంప్రదాయాలు పాటించడం లేదన్న కిరణ్ రిజిజు

## నెహ్రూను తిట్టేవారు ఆయనను జపిస్తున్నారంటూ ప్రియాంక ఎదురుదాడి



**న్యూఢిల్లీ,మార్చి10 :** లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాపై అవిశ్వాస తీర్మానం గురించి లోక్‌సభలో చర్చ ప్రారంభమైంది. ఓం బిర్లాపై అవిశ్వాస తీర్మానాన్ని కాంగ్రెస్ ఎంపీ మహమ్మద్ జావెద్ లోక్‌సభలో మంగళవారం ప్రవేశపెట్టారు. అనంతరం దీనిపై చర్చ ప్రారంభమైంది. ఈ చర్చ కోసం పది గంటల సమయం కేటాయించారు. అనంతరం తీర్మానంపై ఓటింగ్ నిర్వహించనున్నారు. స్పీకర్ ఓం బిర్లా నిష్పక్షపాతంగా వ్యవహరించడం లేదని, ఆయన అధికార పార్టీ భాష మాట్లాడుతున్నారని తీర్మానాన్ని ప్రవేశపెట్టిన కాంగ్రెస్ ఎంపీ మహమ్మద్ జావెద్ ఆరోపించారు. అనంతరం అవిశ్వాస తీర్మానంపై కేంద్రమంత్రి కిరణ్ రిజిజు చర్చను ప్రారంభించారు. స్పీకర్‌పై అవిశ్వాస తీర్మానం గురించి చర్చ జరుగుతున్న సమయంలో సభను నడిపేందుకు ప్రత్యేక సభాపతిని నియమించాలని విపక్షాలు డిమాండ్ చేశాయి. ఈ డిమాండ్‌కు కేంద్రం అంగీకరించింది. సీనియర్ ఎంపీ, చైర్ పర్సన్స్ ప్యానెల్ సభ్యుడు జగదాంబికా పాల్‌ను నియమించింది. ఆయన నేతృత్వంలో ప్రస్తుతం స్పీకర్ ఓం బిర్లా అవిశ్వాస తీర్మానంపై చర్చ చేపట్టారు. ప్రతిపక్షాల తరపున కాంగ్రెస్ ఎంపి గౌరవ్ గొగోయ్ మాట్లాడుతూ.. భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందం సహా పలు అంశాలపై లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీకి

మాట్లాడేందుకు యత్నించారని, కానీ స్పీకర్ అనుమతినివ్వలేదని అన్నారు. ప్రతిపక్ష ఇండియా కూటమికి లోక్‌సభలో సుమారు 200మంది సభ్యులున్నప్పటికీ.. డిప్యూటీ స్పీకర్ లేరని అన్నారు. డిప్యూటీ స్పీకర్ లేకుండా సభ ఎలా నడుస్తుందో దేశ ప్రజలు చూడాలని అన్నారు. మైక్‌ని కూడా ఆయుధంగా వినియోగి స్తున్నారని అన్నారు. ఎన్‌డిఎ సభ్యులకు మాట్లాడేందుకు అనుమతినిస్తున్నారని, కానీ ప్రతిపక్షాలకు మాట్లాడేందుకు మైక్‌ని ఇచ్చేందుకు నిరాకరిస్తున్నారని అన్నారు. అయితే కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ సభలో హుందాగా మెలగడం లేదని పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు

ఆరోపించారు. ఈ క్రమంలో గతంలో ప్రధాని మోదీని రాహుల్ ఆలింగనం చేసుకున్న ఘటనను ప్రస్తావించారు. ప్రధాని మోదీ దగ్గరకు వచ్చిన రాహుల్.. ఆలింగనం చేసుకొని వెళ్లి తన సీట్లో కూర్చున్నారు. అనంతరం తోటి ఎంపీలను చూసుకుంటూ కళ్లు ఎగరవేశారు. అటువంటి నేతను ఎప్పుడూ చూడలేదు' అని కిరణ్ రిజిజు పేర్కొన్నారు. ఈ సందర్భంగా గతంలో నెహ్రూ చెప్పిన నాటి స్పీకర్ జీవీ మావలాంకర్‌ను సమర్థిస్తూ మాటలను గుర్తుంచుకోవాలని కాంగ్రెస్ నేతలకు సూచించారు. దీనిపై దీటుగా స్పందించిన ప్రియాంకా గాంధీ.. ప్రభుత్వ తీరుపై మండిపడ్డారు. రిజిజు విమర్శలను ఎంపీ ప్రియాంకా గాంధీ తిప్పికొట్టారు. విపక్ష నేత రాహుల్ గాంధీ చెప్పే విషయాలను అధికార పక్షం జీర్ణించుకోలేక పోతోందన్నారు. గడిచిన 12 ఏళ్లలో ప్రభుత్వానికి దీటుగా నిలిచిన వ్యక్తి రాహుల్ ఒక్కరేనని అన్నారు. నెహ్రూను ఎప్పుడూ విమర్శించే వాళ్లు అకస్మాత్తుగా ఆయన్ను ప్రశంసించడం హాస్యాస్పదంగా ఉందన్నారు. అందుకే తనకు నవ్వు వస్తోందన్నారు. నిరంతరం నెహ్రూను ఆడిపోసుకుంటున్న వారు ఆయన గురించి మాట్లాడంతో నవ్వు ఆపుకోలేక పోయానని అన్నారు. అయితే, ప్రధాని మోదీ, రాహుల్ గాంధీ సభలో లేని సమయంలో ఈ చర్చ జరిగింది. ఆ సమయంలో స్పీకర్ స్థానంలో టిడిపికి చెందిన తెన్నేటి కృష్ణప్రసాద్ ఉన్నారు.

# ఇండిగో సీఈఓ పీటర్ ఎల్బర్స్ రాజీనామా

## రాహుల్ భాటియాకు బాధ్యతలు అప్పగింత

**న్యూఢిల్లీ,మార్చి10 :** దేశీయ దిగ్గజ విమానయాన సంస్థ 'ఇండిగో' సీఈఓ పీటర్ ఎల్బర్స్ మంగళవారం తన పదవికి రాజీనామా చేశారు. మూడు నెలల క్రితం ఇండిగో విమాన సర్వీసుల అంతరాయం అంశం దేశాన్ని ఎలా కుదిపేసిందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. అయితే, ఈ ఘటన జరిగిన మూడు నెలల తర్వాత సీఈఓ పీటర్ ఎల్బర్స్ తన పదవికి రాజీమానా చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది. కొత్త సీఈఓను నియమించే వరకు కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ రాహుల్ భాటియా తాత్కాలిక సీఈఓగా బాధ్యతలు నిర్వర్తిస్తారని సంస్థ తెలిపింది. మరోవైపు, పీటర్ ఎల్బర్స్ రాజీనామాను ఇండిగో మాతృ సంస్థ అయిన 'ఇంటర్ గ్లోబల్ ఏవియేషన్ బోర్డు' ఆమోదం తెలిపింది. నోటీసు పీరియడ్ నుంచి మినహాయింపు ఇవ్వాలన్న పీటర్ ఎల్బర్స్ అభ్యర్థననూ బోర్డు ఆమోదించింది. దీంతో ఆయన రాజీనామా తక్షణమే అమల్లోకి వస్తుందని కంపెనీ తన రెగ్యులేటరీ ఫైలింగ్‌లో పేర్కొంది. ఇదిలా ఉండగా, పీటర్? ఎల్బర్స్? 2022లో ఇండిగో సీఈఓగా బాధ్యతలు చేపట్టారు. దాదాపు నాలుగేళ్ల పాటు ఆయన ఆ పదవిలో కొనసాగారు. అయితే, ఇండిగో కొత్త సీఈవో ఎవరనేది త్వరలోనే వెల్లడిస్తామని కంపెనీ ఓ ప్రకటనలో పేర్కొంది. మూడు సంవత్సరాల క్రితం ఇండిగో సీఈఓగా బాధ్యతలు చేపట్టిన ఎల్బర్స్, ఎయిర్‌లైన్ అభివృద్ధే లక్ష్యంగా పనిచేశారు. కంపెనీ అంతర్జాతీయ విస్తరణపై ప్రత్యేక దృష్టి పెట్టారు. తన పదవీకాలంలో, ఇండిగో 10 బిలియన్? డాలర్ల ఆదాయ మార్కును దాటింది. అంతేకాదు, 2023లో ఆయన నాయకత్వంలో 440 పైగా విమానాలను విస్తరించింది. ఆయన ఇన్ని విజయాలు సాధించినప్పటికీ 2025 డిసెంబర్?లో జరిగిన సంక్షోభం ఆయన్ను ఎంతో ఒత్తిడికి గురి చేసింది. మరోవైపు, ఇండిగో సీఈఓగా తాత్కాలిక బాధ్యతలు స్వీకరించడంపై రాహుల్? భాటియా స్పందించారు. "నాకు ఇండిగో ఎయిర్‌లైన్ కస్టమర్లు, ఉద్యోగులు, వాటాదారుల పట్ల ఎంతో బాధ్యత ఉంది. వారి విశ్వసనీయతను కాపాడుకుంటూ ఇండిగోను మరింత ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తా" అని భాటియా పేర్కొన్నారు. ఈ విషయంపై బోర్డు ఛైర్మన్? విక్రమ్? సింగ్? మెహతా మాట్లాడారు. కంపెనీ సంస్కృతిని బలోపేతం చేయడానికి, కార్యాచరణలో అత్యుత్తమ ప్రమాణాలను నెలకొల్పడానికి రాహుల్ భాటియా పగ్గాలు చేపడుతున్నారని ఆయన పేర్కొన్నారు. ఇండిగో కస్టమర్లకు మరింత మెరుగైన సేవలు అందించడానికి భాటియా కృషి చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇదిలా ఉండగా, గతేడాది డిసెంబర్‌లో దేశవ్యాప్తంగా ఇండిగో విమాన సేవలు అంతరాయం ఏర్పడింది. పైలట్?ల విశ్రాంతికై ఉద్దేశించిన కొత్త నియమాల అమలు, పైలట్ల కొరత వల్ల ఇండిగో సేవల్లో అంతరాయం కలిగింది. దీంతో డిసెంబర్?లో 2,500 కి పైగా విమానాలను ఇండిగో రద్దు చేసింది. దాదాపు 1,900 విమానాలను ఆలస్యంగా నడిపింది. దీని వల్ల దేశవ్యాప్తంగా దాదాపు 300,000 మంది ప్రయాణికులు ప్రభావితమయ్యారు. దీంతో ఇండిగో సేవలపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తాయి. ఈ విషయంపై స్పందించిన కేంద్రం, పూర్తి దర్యాప్తు నిర్వహించాలని డైరెక్టర్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్(డీజీసీఏ)ను అదేశించింది. దర్యాప్తు అనంతరం ఇండిగోకు రూ.22 కోట్ల జరిమానా కూడా విధించింది. అంతేకాదు, నలుగురు ఫ్లైట్ ఆపరేషన్స్ ఇన్‌స్పెక్టర్లపై వేటు వేసినట్లు మీడియాలో కథనాలు వెలువడ్డాయి. విమాన సేవల్లో అంతరాయం వల్ల ప్రయాణికులకు జరిగిన అసౌకర్యంపై పీటర్ ఎల్బర్స్ అప్పట్లో క్షమాపణలు కూడా చెప్పారు.

# ఒంటరితనం.. గుండెకు చేటు



ఒంటరితనం.. గుండెజబ్బులకు దారితీస్తున్నది. నలుగురితో కలిసిమెలిసి ఉండేవారికి.. హృదయ సమస్యల నుంచి రక్షణ లభిస్తున్నది. దీర్ఘకాలిక ఒంటరితనంతో ఒత్తిడి, దానితోపాటే రక్తపోటు, ఇన్‌ఫ్లమేషన్, కార్టిసాల్ స్థాయులు పెరగడం.. గుండె జబ్బులు రావడానికి ప్రధాన కారణాలని వైద్య నిపుణులు చెబుతున్నారు. ఇక సామాజిక ఒంటరితనంతో చాలామందిలో ధూమపానం అలవాటు పెరుగుతున్నదట. బయటి ఆహారం తీసుకోవడం, వేళాపాళా లేని తిండివల్ల ఊబకాయం లాంటివీ పలకరిస్తున్నాయట. అదే సమయంలో కుటుంబ సభ్యులు, స్నేహితులు ఉండటం వల్ల.. తెలియకుండానే కొన్ని మంచి అలవాట్లు అలవడతాయి. స్నేహితులతో వ్యాయామం చేయడం, ఆరోగ్యకరమైన ఆహారం గురించి చర్చించుకోవడం, ధూమపానం-మద్యం లాంటి చెడు అలవాట్లకు దూరంగా ఉండేలా ప్రోత్సహించుకోవడం.. ఫలితంగా, చురుకైన జీవనశైలి అలవాటు అవుతుంది. స్థిరమైన మానసిక స్థితి, కంటినిండా నిద్ర కూడా లభిస్తుంది. ఇవన్నీ గుండె ఆరోగ్యాన్ని కాపాడటంలో సహాయపడతాయి. దీనివెనక ఉన్న కారణాలను నిపుణులు విశ్లేషిస్తున్నారు. కుటుంబ సభ్యులు, స్నేహితులతో ఆనందంగా గడిపినప్పుడు.. శరీరంలో కార్టిసాల్ అనే ఒత్తిడి హార్మోన్ తగ్గుతుంది. ఫలితంగా రక్తపోటు అదుపులో ఉంటుంది. అదే సమయంలో ఆక్సిటోసిన్ అనే 'లవ్ హార్మోన్' కూడా విడుదలవుతుంది. ఇది రక్తనాళాలను వ్యాకోచింపజేసి.. రక్త ప్రసరణ సజావుగా సాగేలా చేస్తుంది. ఇన్‌ఫ్లమేషన్‌ను తగ్గిస్తుంది. రోగనిరోధక వ్యవస్థను బలోపేతం చేస్తుంది. ఇక జీవితంలో కష్టనష్టాలు కామన్. అలాంటివి ఎదురైనప్పుడు మీకు అండగా నిలిచేవారు మీ చుట్టూ ఉంటే.. మీ గుండెకు ఎంతో భరోసా దక్కినట్లు అనిపిస్తుంది. ఆందోళన తగ్గుతుంది. గుండెపోటు లాంటివి రాకుడా ఉంటాయి. సామాజిక మద్దతు ఉన్నవారిలో హృదయ స్పందన రేటు త్వరగా సాధారణ స్థితికి వస్తుందని అధ్యయనాలు కూడా చెబుతున్నాయి.

# వేసవిలో సోంపు నీళ్లు తాగడం మంచిదేనా?



వేసవి కాలంలో వడదెబ్బ, డీహైడ్రేషన్ వంటి సమస్యలు సాధారణంగా కనిపిస్తాయి. ఈ సమస్యల నుంచి శరీరాన్ని రక్షించుకోవడానికి చాలా మంది నీటి శాతం ఎక్కువగా ఉండే సీజనల్ పండ్లు, ఆకుకూరలు తీసుకుంటారు. సాధారణంగా ప్రజలు కొబ్బరి నీరు, నీరు, పుచ్చకాయ వంటి పండ్లు తీసుకుంటారు. అయితే వీటితో పాటు సోంపు నీరు కూడా వేసవిలో చాలా ప్రయోజనకరంగా ఉంటుంది.

ఆయుర్వేదం ప్రకారం వేసవిలో శరీరంలో పిత్త దోషం పెరుగుతుంది. ఇది శరీరంలో వేడి, మంట, ఆమ్లత్వం వంటి సమస్యలకు కారణమవుతుంది. సోంపులో సహజంగా చల్లదనాన్ని కలిగించే గుణాలు ఉంటాయి. ఇవి పిత్త దోషాన్ని సమతుల్యం చేస్తాయి. అందుకే వేసవిలో ప్రతి రోజు ఉదయం ఖాళీ కడుపుతో సోంపు నీరు తాగితే శరీర ఉష్ణోగ్రత సమతుల్యం అవుతుంది. అలాగే వడదెబ్బ ప్రమాదం కూడా తగ్గుతుంది.

### సోంపు నీటి వల్ల కలిగే ప్రయోజనాలు

జీర్ణక్రియ మెరుగుపడుతుంది.
శరీరాన్ని చల్లబరుస్తుంది.
హైడ్రేషన్‌ను పెంచుతుంది.
శరీరాన్ని డీటాక్స్ చేస్తుంది.
బరువు తగ్గడంలో సహాయపడుతుంది.
చర్మం, జుట్టుకు మేలు చేస్తుంది.

ఒక టీస్పూన్ సోంపు గింజలను ఒక గ్లాసు నీటిలో రాత్రంతా నానబెట్టాలి. ఉదయం ఆ నీటిని వడకట్టి ఖాళీ కడుపుతో తాగాలి. కావాలంటే కొంచెం వేడి చేసి కూడా తాగవచ్చు. రుచికి కొద్దిగా తేనె లేదా నిమ్మరసం కలిపినా మంచిదే. మరో విధంగా సోంపు గింజలు, పటిక బెల్లం పొడి చేసి చల్లటి నీటిలో కొద్దిగా నిమ్మరసం కలిపి తాగవచ్చు.



# అతిగా అయితే అనర్థమే!

అతిగా ప్రాసెస్ చేసిన ఆహారపదార్థాలు పిల్లల్లో మానసిక రుగ్మతలకు కారణం అవుతున్నాయి. తాజాగా, కెనడాలోని టొరంటో విశ్వవిద్యాలయానికి చెందిన పరిశోధకులు.. అల్ట్రా ప్రాసెస్ ఫుడ్ వల్ల కలిగే అనర్థాలపై ఓ పరిశోధన నిర్వహించారు. ఇందులో భాగంగా 2,000 కంటే ఎక్కువ మంది పిల్లలను పరిశీలించారు. వారి ఆహారపు అలవాట్లు, అనారోగ్య సమస్యలను క్షుణ్నంగా విశ్లేషించారు. అల్ట్రా ప్రాసెస్డ్ ఫుడ్ ఎక్కువగా తీసుకునే ఐదేళ్లలోపు చిన్నారుల్లో ఆందోళన, భయం, దూకుడు లాంటివి ఎక్కువగా ఉన్నట్లు గుర్తించారు. ఈ అల్ట్రా ప్రాసెస్డ్ ఫుడ్స్‌లో చక్కెర, ఉప్పు, అనారోగ్యకరమైన కొవ్వులు ఎక్కువగా, మెదడు ఎదుగుదలకు అవసరమైన ఫైబర్, విటమిన్లు, ఖనిజాలు తక్కువగా ఉంటాయి. వీటి తయారీలో ఉపయోగించే కృత్రిమ రంగులు, ప్రిజర్వేటివ్స్, ఫ్లేవర్లు.. పిల్లల నాడీ వ్యవస్థపై ప్రభావం చూపుతాయట. వీటిలోని అధిక చక్కెర వల్ల రక్తంలో గ్లూకోజ్ స్థాయులు అకస్మాత్తుగా పెరగడం, తగ్గడం వల్ల.. పిల్లల్లో చిరాకు, ఏకాగ్రత లోపిస్తుంది. వీటిలో వాడే కృత్రిమ రంగులు కూడా ఏడీహెచ్‌డీ వంటి హైపర్ ఆక్టివిటీ లక్షణాలను ప్రేరేపిస్తాయి. కాబట్టి, పిల్లల మెదడు అభివృద్ధి చెందే దశలో అతిగా ప్రాసెస్ చేసిన ఆహారపదార్థాలు తీసుకోవడం ఏమాత్రం మంచిదికాదని పరిశోధకులు ఈ సందర్భంగా హెచ్చరిస్తున్నారు.



# కాస్త చల్లబడండి

శీతాకాలం ముగిసింది. ఎండాకాలం మొదలైంది. వాతావరణం మారినప్పుడు శరీర అంతర్గత వ్యవస్థలు బాహ్య వాతావరణానికి అనుగుణంగా మారడానికి ప్రయత్నిస్తాయి. శీతాకాలం నుంచి వేసవికి మారినప్పుడు కొందరికి ఇమ్యూనిటీ పవర్ తగ్గడంతో రోగాల బారిన పడతారు. ముఖ్యంగా జలుబు, దగ్గు, జ్వరం వస్తాయి. ఈ సమస్యల నుంచి శరీరాన్ని కాపాడుకునేందుకు మారుతున్న సీజన్‌కి తగ్గట్టు రోగనిరోధక శక్తిని పెంచుకోవడానికి ఆహారం, హైడ్రేషన్‌పై దృష్టి పెట్టాలి. వాతావరణంలో అధిక ఉష్ణోగ్రతల వల్ల వడదెబ్బ, డీహైడ్రేషన్ బారినపడతారు. వాతావరణ ఉష్ణోగ్రతలు వేగంగా పెరిగినప్పుడు శరీర రోగనిరోధక శక్తి బలహీనపడుతుంది. అందుకే వేసవిలో ఫుడ్ పాయిజనింగ్, బ్యాక్టీరియల్ ఇన్ఫెక్షన్లు వస్తుంటాయి. కాబట్టి ఈ కాలంలో రోగనిరోధక శక్తి పెంచుకోవడానికి కొన్ని చిటాలు పాటిస్తే సరిపోతుంది. ఉసిరి, నిమ్మ, నారింజ వంటి సిట్రస్ జాతి పండ్లు ఎక్కువగా తీసుకోవాలి. అలాగే జామపండ్లు ఎక్కువగా తినాలి. వైరస్ నుంచి బయటపడేందుకు జింక్ ఉన్న బాదం పప్పు, జీడిపప్పు, గుమ్మడి గింజలు, వాల్ నట్స్ తీసుకోవాలి. ఇక శరీర బలం కోసం పప్పులు, గుడ్లు, పనీర్ వంటి ప్రొటీన్లు అధికంగా ఉండేవాటిని ఆశ్రయించాలి. పెరుగు లేదా పులియబెట్టిన ఆహారం తీసుకోవడం వల్ల జీర్ణక్రియ మెరుగుపడి పొట్ట ఆరోగ్యంగా ఉంటుంది. వేసవికాలంలో చెమట ఎకువగా పడుతుంది. ఇది డీహైడ్రేషన్, తకువ రక్తపోటు, అలసట, తలనొప్పి, వడదెబ్బకు దారితీస్తుంది. ఈ సమస్యలు రాకుండా నీరు తాగడం చాలా ముఖ్యం. రోజులో కనీసం 3-4 లీటర్ల నీరు తాగాలి. కొబ్బరి నీళ్లు, నిమ్మరసం, మామిడి పన్నా, మజ్జిగ వంటి సహజ పానీయాలు తాగితే మంచి ఫలితాలు ఉంటాయి. ఖాళీ కడుపుతో చల్లని నీరు తాగితే గొంతు నొప్పి రావొచ్చు. కాబట్టి, గోరువెచ్చని నీరు తాగడం మంచిది. మీతో పాటే ఒక వాటర్ బాటిల్ ఉంచుకోండి.

# రోజూ ఉదయం ఈ జ్యూస్‌ను తాగితే ఎన్నో లాభాలు.. అనేక పోషకాలు పొందవచ్చు..



చాలా మంది ఆహారంగా తీసుకునే కూరగాయల్లో సొరకాయ కూడా ఒకటి. దీన్నే ఆనపకాయ అని కూడా పిలుస్తారు. సొరకాయతో పచ్చడి, కూర, పప్పు, స్వీట్స్ వంటి రకరకాల వంటకాలను తయారు చేస్తూ ఉంటారు. సొరకాయతో వివిధ రకాల వంటకాలు తయారు చేసి తీసుకోవడంతో పాటు దీనితో జ్యూస్ ను కూడా తయారు చేసి తీసుకోవచ్చు. సొరకాయ జ్యూస్ ను ఆయుర్వేదంలో అనేక అనారోగ్య సమస్యలకు ఔషధంగా ఉపయోగిస్తున్నారు. సొరకాయ లో సుమారు 96 శాతం నీరు ఉంటుంది. ఇది శరీరాన్ని చల్లబరిచే, హైడ్రేట్ చేసే గుణాలను కలిగి ఉంటుంది. ఖాళీ కడుపుతో తీసుకుంటే మరింత మంచిదని ఆయుర్వేద వైద్యులు చెబుతున్నారు. నీటితో పాటు సొరకాయలో తక్కువ మొత్తంలో ప్రోటీన్, క్యాల్షియం, మెగ్నీషియం, ఐరన్ తో పాటు ఫైబర్, పొటాషియం, విటమిన్ సి వంటి పోషకాలు కూడా ఉంటాయి.

### జీర్ణసమస్యలకు చెక్..

సొరకాయలో తక్కువ కొవ్వుతో పాటు తక్కువ సోడియం ఉంటుంది కనుక ఇది త్వరగా జీర్ణమవుతుంది. ఇక పరగడుపున సొరకాయ జ్యూస్ ను తీసుకోవడం వల్ల కలిగే ప్రయోజనాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం. సొరకాయలో నీటితో పాటు కరిగే ఫైబర్ కూడా ఎక్కువగా ఉంటుంది. సొరకాయ జ్యూస్ ను తీసుకోవడం వల్ల మలబద్దకం సమస్య తగ్గుతుంది. గ్యాస్, ఆమ్లత్వం వంటి సమస్యలు తగ్గుతాయి. జీర్ణ ఎంజైమ్స్ ఉత్తేజితం అవుతాయి. కడుపులో మంట వంటి సమస్యలు కూడా తగ్గుతాయి. సొరకాయ జ్యూస్ తాగడం వల్ల సులభంగా బరువు తగ్గవచ్చు. 100 ఎంఎల్ సొరకాయ జ్యూస్ లో 12 నుండి 15 క్యాలరీలు మాత్రమే ఉంటాయి. దీనిని తీసుకోవడం వల్ల ఎక్కువ సమయం ఆకలి అవ్వకుండా ఉంటుంది. దీంతో తక్కువ ఆహారాన్ని తీసుకోగలుగుతారు. సొరకాయలో పొటాషియం కూడా ఉంటుంది. కనుక ఈ జ్యూస్ ను తీసుకోవడం వల్ల సోడియం ప్రభావం తగ్గుతుంది. శరీరంలో అదనంగా ఉండే ద్రవాలు బయటకు పోతాయి. అధిక రక్తపోటు సమస్య అదుపులో ఉంటుంది.

### గుండె ఆరోగ్యానికి..

ఈ జ్యూస్ ను తీసుకోవడం వల్ల హృదయ ఆరోగ్యం కూడా మెరుగుపడుతుంది. శరీరాన్ని డిటాక్స్ చేయడంలో కూడా సొరకాయ జ్యూస్ సహాయపడుతుంది. ఈ జ్యూస్ ను తీసుకోవడం వల్ల కాలేయం, మూత్రపిండాల్లో డిటాక్సిఫికేషన్ ప్రక్రియ మెరుగుపడుతుంది. ఉదయం పూట ఖాళీ కడుపుతో ఈ జ్యూస్ ను తాగడం వల్ల శరీరం నుండి మలినాలు, విష పదార్థాలు బయటకు వెళ్తాయి. సొరకాయలో విటమిన్ సి, యాంటీ ఆక్సిడెంట్లు కూడా ఉంటాయి. కనుక ఈ జ్యూస్ ను తీసుకోవడం వల్ల చర్మం హైడ్రేట్ గా ఉండడంతో పాటు వృద్ధాప్య లక్షణాలు తగ్గుతాయి. ఈ విధంగా సొరకాయ జ్యూస్ ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని దీనిని తీసుకోవడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు.

### పరగడుపున మంచిది..

ఇక సొరకాయ జ్యూస్ ను ఉదయం పరగడుపున తీసుకోవడం మంచిది. పరగడుపున తీసుకోవడం వల్ల శరీరం హైడ్రేటెడ్ గా ఉంటుంది. అలాగే పోషకాలు చక్కగా అందుతాయి. అలాగే మధ్యాహ్నం భోజనానికి 20 నుండి 30 నిమిషాల ముందు కూడా తీసుకోవచ్చు. అయితే సాయంత్రం సమయంలో దీనిని తీసుకోకూడదని, సాయంత్రం సమయంలో తీసుకోవడం వల్ల ఇది కొందరిలో జీర్ణ సమస్యలు కలిగించవచ్చని వైద్యులు తెలియజేస్తున్నారు.

# ఐపీఎల్‌పై నీలినీడలు




**గ్యాస్ కొరత, విమాన సమస్యలు తప్పవా?**

**ఐపీఎల్ 2026 సీజన్‌కు పొంచి ఉన్న సవాళ్లు**

**దేశంలో గ్యాస్ కొరతతో హోటళ్లకు ఇబ్బందులు**

**విదేశీ ఆటగాళ్ల ప్రయాణాలపై నెలకొన్న అనిశ్చితి**

**పరిస్థితిని సమీక్షిస్తున్నామన్న ఐపీఎల్ చైర్మన్**

**ఈ నెల 28 నుంచి ఐపీఎల్ 2026 సీజన్**



ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) 2026 సీజన్ ప్రారంభానికి సిద్ధమవుతున్న వేళ, టోర్నీ నిర్వహణకు కొత్త సవాళ్లు ఎదురయ్యే సూచనలు కనిపిస్తున్నాయి. దేశంలో వాణిజ్య అవసరాలకు వినియోగించే ఎల్పీజీ గ్యాస్ కొరత, అంతర్జాతీయ విమాన ప్రయాణాలకు ఏర్పడుతున్న ఆటంకాలు టోర్నీపై ప్రభావం చూపే అవకాశం ఉంది. అయితే, ఈ అంశాలపై తాము దృష్టి సారించామని, పరిస్థితిని నిశితంగా గమనిస్తున్నామని ఐపీఎల్ చైర్మన్ అరుణ్ ధుమాల్ స్పష్టం చేశారు. మధ్యప్రాచ్యంలో పెరుగుతున్న ఉద్రిక్తతల కారణంగా ఎల్పీజీ సరఫరాపై ప్రభావం పడింది. దీంతో కేంద్ర ప్రభుత్వం గృహ అవసరాలకే వంటగ్యాస్‌కు ప్రాధాన్యత ఇవ్వాలని నిర్ణయించింది. ఈ కారణంగా ముంబై, బెంగళూరు, చెన్నై వంటి నగరాల్లోని హోటళ్లు, రెస్టారెంట్లు తీవ్రమైన గ్యాస్ కొరతను ఎదుర్కొంటున్నాయి. ఈ సమస్య ఐపీఎల్ జట్ల ఆతిథ్య ఏర్పాట్లపై ప్రభావం చూపవచ్చని ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ఈ విషయంపై ఐఏఎన్ఎస్ వార్తా సంస్థతో ఇవాళ అరుణ్ ధుమాల్ మాట్లాడుతూ.. "ఇది కచ్చితంగా ఒక సవాలే. కానీ, హోటళ్ల నుంచి మాకు ఇప్పటివరకు ఎలాంటి ఫిర్యాదు అందలేదు. ఒకవేళ సమస్య ఉందని వారు చెబితే, దాని ప్రకారం సమీక్షిస్తాం. ప్రస్తుతం మీడియా ద్వారానే ఈ విషయం మా దృష్టికి వచ్చింది. మేం పరిస్థితిని గమనిస్తున్నాం. దానికి అనుగుణంగా నిర్ణయం తీసుకుంటాం" అని అన్నారు. మరోవైపు అంతర్జాతీయ ప్రయాణాల సమస్య కూడా ఐపీఎల్‌ను కలవరపెడుతోంది. ఇటీవల ముగిసిన టీ20 ప్రపంచకప్‌లో కొన్ని జట్లు స్వదేశాలకు వెళ్లడానికి తీవ్ర ఇబ్బందులు పడ్డాయి. మధ్యప్రాచ్యం మీదుగా విమాన మార్గాలు ప్రభావితం కావడంతో జింబాబ్వే, వెస్టిండీస్, దక్షిణాఫ్రికా ఆటగాళ్లు ప్రత్యామ్నాయ మార్గాల్లో ఆలస్యంగా తమ ఇళ్లకు చేరుకున్నారు. ఐపీఎల్ కోసం విదేశీ ఆటగాళ్లు, కోచ్‌లు, బ్రాడ్‌కాస్టర్లు ఎక్కువగా దుబాయ్ మీదుగా భారత్‌కు వస్తుంటారు. ప్రస్తుత పరిస్థితుల్లో వారి ప్రయాణాలపై కూడా అనిశ్చితి నెలకొంది. "ప్రస్తుతం పరిస్థితిని సమీక్షిస్తున్నాం. ఐపీఎల్ ప్రారంభానికి ఇంకా కొన్ని వారాల సమయం ఉంది. దీన్ని ఎలా అధిగమించాలో చూస్తాం" అని ధుమాల్ తెలిపారు. ఈ నెల 28 నుంచి ఐపీఎల్ 2026 సీజన్ జరగనుండగా, ఎల్లుండి తొలి 20 మ్యాచ్‌ల షెడ్యూల్ విడుదలయ్యే అవకాశం ఉంది.



## రెండ్రోజుల పాటు బాగా తిని, హాయిగా నిద్రపోతా : సూర్యకుమార్ యాదవ్

**భారత్‌లో వరల్డ్ కప్ గెలవడం చాలా ప్రత్యేకమన్న టీమిండియా కెప్టెన్**

**తదుపరి లక్ష్యం 2028 ఒలింపిక్స్‌లో స్వర్ణం గెలవడమేనని వెల్లడి**

**నాపై రోహిత్ శర్మ ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టానన్న సూర్యకుమార్**

**విజయం తర్వాత ఉదయం 8 గంటల వరకు సంబరాలు చేసుకున్నామని వెల్లడి**

టీ20 ప్రపంచకప్ వంటి మెగా టోర్నీని గెలిచిన తర్వాత మీ తదుపరి ప్రణాళిక ఏంటి? అని అడిగితే ఏ కెప్టెన్ అయినా తర్వాతి సిరీస్‌ల గురించో, భవిష్యత్ సవాళ్ల గురించో చెబుతారు. కానీ టీమిండియా కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ మాత్రం చాలా సరదాగా, సింపుల్‌గా సమాధానమిచ్చాడు. "ప్రస్తుతానికి నా ప్లాన్ ఒక్కటే. ఇంటికి వెళ్లి, మంచి భోజనం చేసి, రెండ్రోజులు హాయిగా నిద్రపోవాలి. ఆ తర్వాతే మిగతా విషయాల గురించి ఆలోచిస్తా" అని తన తక్షణ కర్తవ్యాన్ని వెల్లడించాడు. స్వదేశంలో జరిగిన టీ20 ప్రపంచకప్ ఫైనల్‌లో న్యూజిలాండ్‌పై 96 పరుగుల తేడాతో గెలిచి, ఈ ఘనత సాధించిన తొలి ఆతిథ్య జట్టుగా చరిత్ర సృష్టించిన ఆనందంలో ఉన్న సూర్య... ముంబైలోని తన నివాసం వద్ద మీడియాతో మాట్లాడాడు. ఈ విజయం జట్టు సభ్యులదే కాదు, అభిమానులది కూడా అని అన్నాడు. "మీరంతా మాతో సమానంగా సంబరాలు చేసుకున్నారు. మీ అందరికీ అభినందనలు. భారత్‌లో ప్రపంచకప్ గెలవడం చాలా ప్రత్యేకమైన అనుభూతి. ఎంతో మంది మద్దతు, ప్రార్థనల వల్లే ఇది సాధ్యమైంది" అని తెలిపాడు. ఈ విజయం వెనుక మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ ప్రోత్సాహం ఎంతో ఉందని సూర్య గుర్తు చేసుకున్నాడు. "2024లో రోహిత్ కెప్టెన్సీలోనే మేం టీ20 ప్రపంచకప్ గెలిచాం. ఆ తర్వాత అతడు కెప్టెన్సీ నుంచి తప్పుకున్నప్పుడు నాపై పూర్తి నమ్మకం ఉంచాడు. గత రెండేళ్లుగా ఈ జట్టును విజయవంతంగా నడిపించాను. ఇప్పుడు ప్రపంచకప్ కూడా గెలిచాం. నాపై రోహిత్ పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టడం చాలా ఆనందంగా ఉంది. ఈ విజయం యావత్ భారతదేశానిది" అని సూర్య వివరించాడు. టోర్నమెంట్‌కు ముందు రోహిత్ వ్యాఖ్యలను కూడా సూర్య పంచుకున్నాడు. "మీ జట్టు చాలా బాగుంది. ధైర్యంగా ఆడండి. గెలుపు మీదే అవుతుంది" అని రోహిత్ చెప్పిన మాటలు తమలో స్ఫూర్తి నింపాయని అన్నాడు. ప్రస్తుత విజయంతోనే ఆగిపోమని, భవిష్యత్ లక్ష్యాలపై తమకు స్పష్టమైన ప్రణాళిక ఉందని సూర్య వెల్లడించాడు. "2028లో జరగనున్న ఒలింపిక్స్‌లో క్రికెట్ తరఫున దేశానికి స్వర్ణ పతకం అందించడమే మా తదుపరి లక్ష్యం. అదే ఏడాది మరో టీ20 ప్రపంచకప్ కూడా ఉంది. కాబట్టి హ్యాట్రిక్ ప్రపంచకప్‌లు గెలిచేందుకు మా వంతు కృషి చేస్తాం" అని ధీమా వ్యక్తం చేశాడు. ప్రపంచకప్ గెలిచిన రాత్రి జరిగిన సంబరాల గురించి చెబుతూ... "ఆ రాత్రి మేం ఏం చేశామో చెప్పాలనుంది కానీ... ఉదయం 8 గంటల వరకు మేల్కొనే ఉన్నాం. ఒక టీమ్‌గా గెలిచినప్పుడు సంబరాలు కూడా కలిసే చేసుకోవాలి. అందుకే మేమంతా కలిసే ఆనందాన్ని పంచుకున్నాం" అని సూర్య తెలిపాడు. వరుసగా రెండుసార్లు (2024, 2026) ఐసీసీ టోర్నీలు గెలవడంతో తమపై ఒత్తిడి ఉన్నప్పటికీ, సరైన సమయంలో రాణించామని సూర్య పేర్కొన్నాడు. ఒత్తిడి లేకపోతే ఆటలో మజా ఉండదని వ్యాఖ్యానించాడు. ముంబై చేరుకున్న తర్వాతే ప్రపంచకప్ గెలిచామనే అసలైన భావన కలుగుతోందని, ఈ ఆనందం చాలాకాలం పాటు తనతోనే ఉంటుందని చెప్పుకొచ్చాడు. తన క్రికెట్ ప్రయాణం మొదలైన ముంబైని ఎప్పటికీ వీడనని, తాను భారతీయుడిగా గర్విస్తున్నానని సూర్య పేర్కొన్నాడు.

## అర్షదీప్ సింగ్‌కు ఐసీసీ జరిమానా


**టీ20 ప్రపంచకప్ ఫైనల్‌లో అర్ష్‌దీప్ సింగ్‌కు జరిమానా**

**మ్యాచ్ ఫీజులో 15 శాతం కోత, ఒక డీమెరిట్ పాయింట్**

**కివీస్ బ్యాట్స్‌మన్‌పైకి బంతి విసిరినందుకు ఐసీసీ చర్యలు**

**తప్పును అంగీకరించి, బ్యాట్స్‌మన్‌కు క్షమాపణ చెప్పిన పేసర్**

**ఉద్దేశపూర్వకంగా చేయలేదని వివరణ ఇచ్చిన అర్ష్‌దీప్**




టీమిండియా ఫాస్ట్ బౌలర్ అర్ష్‌దీప్ సింగ్‌కు అంతర్జాతీయ క్రికెట్ మండలి (ఐసీసీ) జరిమానా విధించింది. అహ్మదాబాద్ వేదికగా న్యూజిలాండ్‌తో జరిగిన టీ20 ప్రపంచకప్ 2026 ఫైనల్ మ్యాచ్‌లో ఐసీసీ ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించినందుకు అతని మ్యాచ్ ఫీజులో 15 శాతం కోత విధించింది. దీంతో పాటు అతని ఖాతాలో ఒక డీమెరిట్ పాయింట్‌ను కూడా చేర్చింది. న్యూజిలాండ్ ఇన్నింగ్స్‌లో 11వ ఓవర్ ఐదో బంతికి ఈ ఘటన చోటుచేసుకుంది. అప్పటికే 256 పరుగుల భారీ లక్ష్య ఛేదనలో కివీస్ 102/5తో కష్టాల్లో ఉంది. ఆ సమయంలో బంతిని అందుకున్న అర్ష్‌దీప్, బ్యాట్స్‌మన్ డారిల్ మిచెల్ పైకి అనుచితంగా, ప్రమాదకరంగా విసిరాడు. ఇది ఐసీసీ నియమావళిలోని ఆర్టికల్ 2.9ను ఉల్లంఘించడమేనని మ్యాచ్ రిఫరీ నిర్ధారించారు. గత 24 నెలల కాలంలో అర్ష్‌దీప్‌కు ఇది తొలి తప్పిదం. అయితే, తన తప్పును తెలుసుకున్న అర్ష్‌దీప్, మ్యాచ్ రిఫరీ ఆండీ పైక్రాఫ్ట్ విధించిన శిక్షను అంగీకరించడంతో తదుపరి విచారణ అవసరం రాలేదు. మ్యాచ్ అనంతరం మిచెల్ వద్దకు వ్యక్తిగతంగా వెళ్లి క్షమాపణ చెప్పాడు. "నా త్రో రివర్స్ స్వింగ్ అయి నీకు తగిలింది. అది ఉద్దేశపూర్వకంగా చేసింది కాదు. నన్ను క్షమించు" అని అర్ష్‌దీప్ కోరగా, ఇద్దరూ నవ్వుతూ చేతులు కలిపారు. ఈ వీడియోను న్యూజిలాండ్ క్రికెట్ బోర్డు పంచుకుంది. ఆన్-ఫీల్డ్ అంపైర్లు రిచర్డ్ ఇల్లింగ్‌వర్త్, అలెక్స్ వార్ఫ్‌తో పాటు థర్డ్, ఫోర్త్ అంపైర్లు ఈ అభియోగాన్ని మోపారు. కాగా, అర్షదీప్ విసిరిన బంతి మిచెల్ తొడపై బలంగా తగిలింది. దాంతో ఆ ఆజానుబాహుడు... అర్షదీప్ పై నిప్పులు చెరుగుతూ దూసుకువచ్చాడు. అయితే, టీమిండియా కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ జోక్యం చేసుకుని మిచెల్ కు నచ్చచెప్పడం, ఆ తర్వాత అర్షదీప్ అతడిని క్షమాపణ కోరడంతో పరిస్థితి సద్దుమణిగింది.

## మీ కలను నెరవేర్చా.. కానీ మీరు లేరు నాన్నా!

**రింకూ సింగ్ భావోద్వేగం**

**నాన్న లేకుండా జీవితాన్ని ఊహించుకోలేనంటూ భావోద్వేగ పోస్ట్**




టీమిండియా టీ20 ప్రపంచకప్ 2026 గెలిచిన ఆనందంలో దేశమంతా మునిగి తేలుతుంటే, స్టార్ బ్యాటర్ రింకూ సింగ్ మాత్రం తీవ్రమైన విషాదంలో ఉన్నాడు. ఈ చారిత్రక విజయం తర్వాత తన దివంగత తండ్రి ఖంచంద్ సింగ్‌ను గుర్తుచేసుకుంటూ అతను పెట్టిన ఓ ఎమోషనల్ పోస్ట్ అందరి హృదయాలను కదిలిస్తోంది. తన తండ్రి లేకుండా ఈ విజయం అసంపూర్ణంగా అనిపిస్తోందని రింకూ ఆవేదన వ్యక్తం చేశాడు. ఇన్‌స్టాగ్రామ్‌లో తన తండ్రి ఫొటోను పంచుకుంటూ రింకూ సింగ్ భావోద్వేగభరితమైన వ్యాఖ్యలు రాసుకొచ్చాడు. "మీతో మాట్లాడకుండా ఇన్ని రోజులు నేనెప్పుడూ గడపలేదు. మీరు లేకుండా జీవితం ఎలా ముందుకు సాగుతుందో నాకు తెలియడం లేదు. కానీ, నా ప్రతి అడుగులో మీ అవసరం ఉంటుందని నాకు తెలుసు. కర్తవ్యమే ప్రథమం అని మీరు ఎప్పుడూ నాకు నేర్పించారు. అందుకే మైదానంలో మీ కలను నెరవేర్చేందుకే ప్రయత్నించాను. ఇప్పుడు మీ కల నెరవేరింది. కానీ, ఈ సంతోష సమయంలో మీరు నాతో ఉండుంటే బాగుండేది. ప్రతి చిన్న, పెద్ద ఆనందంలోనూ మీరు లేని లోటు నాకు తెలుస్తూనే ఉంటుంది. మిమ్మల్ని చాలా మిస్ అవుతున్నాను పాపా" అని రింకూ పేర్కొన్నాడు. ఫిబ్రవరి 27న రింకూ సింగ్ తండ్రి ఖంచంద్ సింగ్ అనారోగ్యంతో గ్రేటర్ నోయిడాలో కన్నుమూశారు. టీ20 ప్రపంచకప్‌లో భాగంగా జింబాబ్వేతో సూపర్ 8 మ్యాచ్ ముగిసిన వెంటనే రింకూ తన తండ్రి అంత్యక్రియలకు హాజరయ్యాడు. వ్యక్తిగత విషాదంలో ఉన్నప్పటికీ జట్టు పట్ల తన బాధ్యతను మరవలేదు. వెంటనే కోల్‌కతాలో జట్టుతో కలిసి, వెస్టిండీస్‌తో జరగనున్న కీలక మ్యాచ్ కోసం సిద్ధమయ్యాడు. అయితే, ఈ ప్రపంచకప్‌లో రింకూ సింగ్ బ్యాటర్‌గా ఆశించిన స్థాయిలో రాణించలేకపోయాడు. టోర్నమెంట్‌లో ఆడిన 5 మ్యాచ్‌లలో కేవలం 24 పరుగులు మాత్రమే చేశాడు. ముఖ్యంగా నరేంద్ర మోదీ స్టేడియంలో దక్షిణాఫ్రికాతో జరిగిన కీలక సూపర్ 8 మ్యాచ్‌లో డకౌట్ కావడం జట్టుపై ప్రభావం చూపింది. ఆ ఓటమి తర్వాత జట్టు యాజమాన్యం రింకూను పక్కనపెట్టి అతని స్థానంలో సంజూ శాంసన్‌కు అవకాశం ఇచ్చింది. ఈ మార్పు జట్టుకు మంచి ఫలితాలనిచ్చింది. కీలకమైన సూపర్ 8 చివరి మ్యాచ్, సెమీ ఫైనల్, ఫైనల్‌లో సంజూ మ్యాచ్ విన్నింగ్ ఇన్నింగ్స్‌లు ఆడి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు. దీంతో జట్టు ప్రపంచకప్ గెలిచినా, రింకూ సింగ్ వ్యక్తిగతంగా నిరాశతోనే టోర్నీని ముగించాల్సి వచ్చింది.




## ఉస్తాద్ 'కాలరే ఎత్తరా'.. మాస్ ప్రోమో

టాలీవుడ్ పవర్ స్టార్ పవన్ కల్యాణ్ లీడ్ రోల్ లో తెరకెక్కుతున్న యాక్షన్ ఎంటర్టైనర్ ఉస్తాద్ భగత్ సింగ్ ప్రమోషన్స్ ఫుల్ జోష్ లో జరుగుతున్నాయి. విడుదల తేదీ దగ్గర పడుతున్న వేళ.. వరుస అప్డేట్స్ ఇస్తున్నారు మేకర్స్. తాజాగా అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్న థర్డ్ సింగిల్ 'కాలరే ఎత్తరా' కు సంబంధించిన ప్రోమో విడుదల చేశారు. పవన్ ఎనర్జీ, దేవిశ్రీ ప్రసాద్ ఇచ్చిన పవర్ ఫుల్ బీట్, మాస్ స్టెప్స్ తో ఆ ప్రోమో అభిమానుల్లో మరింత ఉత్సాహాన్ని నింపుతోంది. పూర్తి లిరికల్ సాంగ్ ను మార్చి 12 సాయంత్రం 5 గంటలకు విడుదల చేయనున్నట్లు మేకర్స్ ప్రకటించారు. డాషింగ్ డైరెక్టర్ హరీశ్ శంకర్ దర్శకత్వంలో రూపొందుతున్న ఆ చిత్రంపై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. పవన్ కల్యాణ్ అభిమానులను దృష్టిలో పెట్టుకుని దర్శకుడు ప్రత్యేకంగా మాస్ ఎలిమెంట్స్ ను యాడ్ చేసినట్లు తాజాగా విడుదలైన సాంగ్ ప్రోమో చూస్తే స్పష్టంగా తెలుస్తోంది. ముఖ్యంగా థియేటర్లలో అభిమానులు కోరుకునే ఎలివేషన్ సీన్స్, స్టైలిష్ డ్యాన్స్ మూమెంట్స్ ఉండనున్నాయని క్లియర్ గా అర్థమవుతుంది. రాక్ స్టార్ దేవిశ్రీ ప్రసాద్ అందించిన ఎనర్జిటిక్ ట్యూన్ కు గాయకుడు రామ్ మిర్యాల తన వాయిస్ తో మరింత జోష్ తెచ్చారు. మాస్ ప్రేక్షకులను అలరించేలా పాట ఉండనున్నట్లు ప్రోమో ద్వారా తెలుస్తోంది. సౌండ్ పెంచండి.. డ్యాన్స్ మొదలుపెట్టండి.. ఎత్తర ఎత్తర కాలరే ఎత్తర అనే ట్యాగ్ లైన్ తో మేకర్స్ ప్రోమోను విడుదల చేశారు. అయితే ప్రోమో ఇప్పుడు నెట్టింట వైరల్ గా మారగా.. పాట కోసం అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఇక సినిమా విషయానికొస్తే.. మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్ పై నిర్మాతలు నవీన్ యెర్నేని, వై. రవిశంకర్ ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. భారీ బడ్జెట్ తో రూపొందుతున్న ఆ సినిమాలో శ్రీలీల, రాశీ ఖన్నా హీరోయిన్లుగా నటిస్తున్నారు. ఆర్. పార్తిబన్, అశుతోష్ రాణా, గౌతమి, నాగ మహేష్, టెంపర్ వంశీ, అవినాష్ వంటి పలువురు ప్రముఖ నటీనటులు కీలక పాత్రలు పోషిస్తున్నారు.



## మెగా కోడలికి కూడా ఆ ఇబ్బందులు తప్పలేదా

సోషల్ మీడియా వేధింపులు సామాన్యులకే కాదు, సెలబ్రిటీలకు కూడా తప్పడం లేదు. తాజాగా మెగా కోడలు, హీరోయిన్ లావణ్య త్రిపాఠి కూడా అలాంటి అనుభవాన్ని ఎదుర్కొన్నారు. తనపై, తన కుటుంబ సభ్యులపై నెట్టింట అసభ్యకర వ్యాఖ్యలు చేస్తూ పరువు నష్టం కలిగించే పోస్టులు పెడుతున్నారని ఆరోపిస్తూ ఆమె హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులను ఆశ్రయించారు. పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పర్పుల్ క్రియాన్ 00 అనే ఇన్ స్టాగ్రామ్ అకౌంట్ ద్వారా తనను టార్గెట్ చేసుకుని తప్పుడు మాటలు అంటున్నారని లావణ్య త్రిపాఠి తెలిపారు. కొంతకాలంగా ఆ అకౌంట్ నుంచి తన పర్సనల్ లైఫ్, కుటుంబ సభ్యుల గురించి తప్పుడు ప్రచారం చేస్తూ అవమానకర వ్యాఖ్యలు చేస్తున్నారని ఆమె వివరించారు. కామెంట్ల రూపంలో అసభ్య పదజాలంతో తిడుతున్నారని అన్నారు. ఆ వేధింపుల వల్ల తన పరువు ప్రతిష్టలకు భంగం కలుగుతోందని, చర్యలు తీసుకోవాలని ఆమె పోలీసులను కోరారు. ఆ ఇన్ స్టాగ్రామ్ అకౌంట్ ను రన్ చేస్తున్న వ్యక్తిపై కఠిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అంతేకాకుండా తనపై పెట్టిన పోస్టులను తొలగించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. లావణ్య త్రిపాఠి ఫిర్యాదు మేరకు హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు కేసు నమోదు చేశారు. కొందరు ఫేక్ అకౌంట్లు క్రియేట్ చేసి సెలబ్రిటీలను టార్గెట్ చేసుకుని పర్సనల్ కామెంట్స్ తో ఇబ్బంది పెడుతున్న ఘటనలు తరచూ వెలుగులోకి వస్తున్నాయి. ఈ నేపథ్యంలో లావణ్య త్రిపాఠి పోలీసులను ఆశ్రయించడం ఇప్పుడు సినీ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. అయితే చిరంజీవి గురించి సోషల్ మీడియాలో వచ్చిన కొన్ని ట్రోల్స్ పై కొన్నిరోజుల క్రితం లావణ్య త్రిపాఠి స్పందించిన విషయం తెలిసిందే.

## ఇకపై అలాంటి పాత్రలు చేయను..

### హరితేజ షాకింగ్ స్టేట్మెంట్



బుల్లితెరపై యాంకర్గా, సీరియల్ నటిగా ఎంట్రీ ఇచ్చి.. వెండితెరపై తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న నటి హరితేజ. బిగ్ బాస్ హౌస్లో తన సందడితో అందరినీ మెప్పించిన ఈమె, తాజాగా తన సినిమా కెరీర్పై కొన్ని సంచలన వ్యాఖ్యలు చేశారు. ఒకే రకమైన పాత్రలు తనను వెంటాడుతున్నాయని, ఆ ముద్ర తన జీవితాంతం పోయేలా లేదని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. అసలు హరితేజ అంతలా ఫీలవ్వడానికి కారణమైన ఆ పాత్రలేంటి? ఆమె ఏమన్నారో ఇప్పుడు చూద్దాం. హరితేజ అంటే మనకు వెంటనే గుర్తొచ్చేది ఆమె హుషారైన మాటలు, సహజమైన నటన. అయితే త్రివిక్రమ్ శ్రీనివాస్ దర్శకత్వంలో వచ్చిన 'అ ఆ' సినిమా ఆమె కెరీర్ను మలుపు తిప్పింది. ఆ సినిమాలో సమంత దగ్గర పనిమనిషిగా ఆమె చేసిన కామెడీ టైమింగ్ ప్రేక్షకులను కడుపుబ్బ నవ్వించింది. కానీ, అదే ఇప్పుడు ఆమెకు ఇబ్బందిగా మారిందట. ఆ సినిమా తర్వాత ఆమెకు వచ్చే ఆఫర్లన్నీ దాదాపు అలాంటివే కావడం గమనార్హం. "ఆ పాత్రకు నేనే బ్రాండ్ అంబాసిడర్లా మారిపోయాను.. అందరూ అవే రోల్స్ ఇస్తున్నారు" అంటూ ఆమె సరదాగా చెబుతూనే, తనలోని నటిని ఒకే ఇమేజ్కు పరిమితం చేస్తున్నారనే అసంతృప్తిని వ్యక్తం చేశారు. ఇక బిగ్ బాస్ మొదటి సీజన్లో జూనియర్ ఎన్టీఆర్ హోస్టింగ్లో హరితేజ చేసిన సందడి అంతా ఇంతా కాదు. ఆమె చెప్పే హరికథలు, ఆమె పాటలు అప్పట్లో ఒక ఊపు ఊపేశాయి. చాలా కాలం పాటు తనకు వచ్చిన పనిమనిషి పాత్రలను కాదనలేక చేసిన హరితేజ, ఇప్పుడు మాత్రం ఒక నిర్ణయానికి వచ్చారట. ఇకపై అలాంటి పాత్రలను వీలైనంత వరకు తగ్గించాలని, తనలోని అసలైన నటిని బయటకు తీసే కొత్త కొత్త ఛాలెంజింగ్ రోల్స్ చేయాలని ఆమె భావిస్తున్నారు. "నా గతం నన్ను వదిలిపెట్టడం లేదు.. కానీ నేను మాత్రం కొత్తగా ఏదైనా చేయాలనుకుంటున్నాను" అని ఆమె స్పష్టం చేశారు. కేవలం కామెడీకే కాకుండా ఎమోషనల్ సీన్స్లో కూడా తాను మెప్పించగలనని నిరూపించుకోవడమే ఆమె ప్రస్తుత లక్ష్యం. అందుకే ఆఫర్లు వస్తున్నా, ఆచితూచి అడుగులు వేస్తున్నట్లు ఆమె ఇంటర్వ్యూలో చెప్పుకొచ్చారు.



## 'మిరాయ్' పాప డ్రీమ్ స్కెచ్ అదిరింది!

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ క్రేజ్ -పుష్ప 2 -తరువాత భారీ స్థాయికి చేరుకుంది. ప్రభాస్ తరువాత ఈ రేసులోకి సోలో హీరోగా క్రేజీ స్టార్లు రామ్ చరణ్, ఎన్టీఆర్ వచ్చి చేరతారని అంతా ఊహిస్తే ఆ ఇద్దరినీ ఓవర్ టేక్ చేసి సెకండ్ ప్లేస్ని బన్నీ ఆక్రమించేశాడు. పాన్ ఇండియా స్టార్లలో రెండవ స్థానానికి -పుష్ప2-తో చేరుకున్న బన్నీ ఇప్పుడు ఆ స్థాయికి మించిన సినిమాల్లో నటిస్తూ హాట్ టాపిక్ అవుతున్నాడు. కెరీర్ని సరికొత్తగా ప్లాన్ చేసుకుంటూ అందరినీ ఆశ్చర్యపరుస్తున్నాడు. ప్రస్తుతం బన్నీ కోలీవుడ్ స్టార్ డైరెక్టర్ అట్లీ డైరెక్షన్లో సన్ పిక్చర్స్ అధినేత కళానిధి మారన్ నిర్మిస్తున్న భారీ పాన్ వరల్డ్ మూవీలో నటిస్తున్నాడు. ఇదిలా ఉంటే సాన్ ఇండియా స్థాయి క్రేజ్ని సొంతం చేసుకుని హాట్ టాపిక్గా మారిన ఐకాన్ స్టార్పై కర్చీఫ్ వేసేస్తోంది మిరాయ్ పాప రితికా నాయక్. ఢిల్లీలోని శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ కాలేజ్ ఫర్ ఉమెన్ లో హయ్యర్ ఎడ్యుకేషన్ పూర్తి చేసి ఢిల్లీ టైమ్స్ ఫ్రెష్ ఫేస్ 12 సీజన్ విజేతగా నిలిచింది. ఆ తరువాత సినిమాల్లో అరంగేట్రానికి చాలా ప్రొడక్షన్ కంపనీల చుట్టూ తిరిగి ఆడిషన్లలో పాల్గొంది. ఫైనల్గా 2022లో మాస్ కా దాస్ విశ్వక్సేన్ హీరోగా నటించిన -అశోకవనంలో అర్జున కల్యాణం-తో హీరోయిన్గా ఎంట్రీ ఇచ్చేసింది. ఫస్ట్ మూవీతో బెస్ట్ ఫిమేల్ డెబ్యూట్ అవార్డుని దక్కించుకుని అందరి దృష్టిని ఆకర్షించింది. తేజ సజ్జ -మిరాయ్-లో కొంచెం బొద్దుగా మారి విభ క్యారెక్టర్లో హీరోకు కర్తవ్యబోధ చేసి తన లక్ష్యాన్ని గుర్తు చేసే క్యారెక్టర్లో కనిపించి ఆకట్టుకుంది. ప్రస్తుతం ఆనంద్ దేవరకొండ హీరోగా మిథున్ వరదరాజ కృష్ణనన్ రూపొందిస్తున్న ద్విభాషా చిత్రం -డ్యుయెట్-తో పాటు మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ నటిస్తున్న హారర్ థ్రిల్లర్ -కొరియన్ కనకరాజు-లో నటిస్తోంది. ఇందులో -కొరియన్ కనకరాజు- ఈ సమ్మర్కు రిలీజ్కు రెడీ అవుతోంది.

# పోగొట్టుకున్న ఫోన్లు బాధితులకు అందచేత

## 10వ విడత మొబైల్ ఫోన్ల పంపిణీ

## సంతోషం వ్యక్తం చేసినబాధితులు

## సైబర్ క్రైమ్ పట్ల అప్రమత్తంగా ఉండాలన్న కమిషనర్



**హైదరాబాద్,మార్చి10 :** సైబరాబాద్ పోలీస్ కమిషనర్ కార్యాలయంలో మంగళవారం10వ విడత దొంగిలించబడిన మరియు పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డాక్టర్ ఎం. రమేష్ స్వాధీనం చేసుకున్న మొబైల్ ఫోన్లను సంబంధిత బాధితులకు స్వయంగా అందజేశారు. సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో సీఈఐఆర్ పోర్టల్ ద్వారా పోయిన మొబైల్ ఫోన్లను గుర్తించి, యజమానులకు అందజేసే క్రమంలో భాగంగా 10వ దశలో 1,016 ఫోన్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. వీటి యొక్క విలువ సుమారు 3,04,80,000 ఈ రికవరీ ప్రక్రియలో సీసీఎస్ శంషాబాద్ పోలీసులు 265, సీసీఎస్ శేరిలింగంపల్లి పరిధిలో 255, సీసీఎస్ కుత్బుల్లాపూర్ పరిధిలో 181, సీసీఎస్ కూకట్‌పల్లి పరిధిలో 160 మరియు సీసీఎస్ రాజేంద్రనగర్ పరిధిలో 155 మొబైల్ ఫోన్లను పోలీసులు రికవరీ చేశారు. ఈ సందర్భంగా సైబరాబాద్ సీపీ డా. ఎం. రమేష్ మాట్లాడుతూ.. ప్రజలు పోగొట్టుకున్న లేదా దొంగిలించబడిన మొబైల్ ఫోన్లను అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో తిరిగి స్వాధీనం చేసుకుని బాధితులకు అందజేస్తున్నామని తెలిపారు. భారత ప్రభుత్వం ప్రవేశపెట్టిన సెంట్రల్ ఎక్విప్‌మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్ పోర్టల్ ద్వారా ఫోన్లను సులభంగా ట్రాక్ చేస్తున్నామని, ఫోన్ పోగొట్టుకున్న వెంటనే బాధితులు ఈ పోర్టల్‌లో నమోదు చేసుకోవాలని సూచించారు. మొబైల్ ఫోన్ నేడు ప్రతి ఒక్కరి జీవితంలో ఉపాధికి, వ్యక్తిగత అవసరాలకు కీలక సాధనంగా మారిందని, పోగొట్టుకున్న ఫోన్లను తిరిగి యజమానులకు అప్పగించి వారిలో మళ్లీ ఆనందాన్ని నింపడం పోలీసుల బాధ్యతగా భావిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. అలాగే సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సీపీ హెచ్చరించారు. ముఖ్యంగా అధిక లాభాల పేరుతో వచ్చే పెట్టుబడి పథకాలు, అనుమానాస్పద లింకుల పట్ల జాగ్రత్తగా ఉండాలని, ఇలాంటి నేరాలను అరికట్టేందుకు తెలంగాణ వ్యాప్తంగా 'ఆపరేషన్ క్రాక్‌డౌన్' నిర్వహిస్తున్నామని వివరించారు. ఈ ఆపరేషన్ ద్వారా సైబర్ నేరగాళ్లకు సహకరిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటున్నామని, ఫ్రీజ్ చేసిన బ్యాంక్ ఖాతాల నుండి బాధితులకు వారి సొమ్ము తిరిగి అందేలా చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ఈ సందర్భంగా ఫోన్ల రికవరీలో ప్రతిభ కనబరిచిన ఐటి టీమ్ మరియు పోలీసు అధికారులను సీపీ ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా క్రైమ్స్ డీసీపీ ముత్యంరెడ్డి మాట్లాడుతూ.. ఫోన్ పోయిన వెంటనే సిమ్ కార్డును బ్లాక్ చేయించడంతో పాటు బ్యాంకు ఖాతాలను తాత్కాలికంగా నిలిపివేయాలని కోరారు. మొబైల్ ఫోన్లకు బలమైన పాస్‌వర్డ్ లు లేదా బయోమెట్రిక్ లాక్‌లు ఏర్పాటు చేసుకోవాలని, ఫోన్లు పోగొట్టుకున్న వ్యక్తులు తమ అనుభవాలను స్నేహితులు, బంధువులకు వివరించి వారిని కూడా అప్రమత్తం చేయాలని పిలుపునిచ్చారు. పోలీసులు అత్యాధునిక సాంకేతికతతో ఫోన్లను రికవరీ చేసి బాధితులకు అందజేస్తున్నారని, ప్రజలు అనుమానాస్పద

లింకులను క్లిక్ చేయకుండా జాగ్రత్త వహించాలని సూచించారు. సైబరాబాద్ సైబర్ క్రైమ్ డీసీపీ సాయి మనోహర్ మాట్లాడుతూ.. మొబైల్ ఫోన్లు పోగొట్టుకున్నప్పుడు అవి సైబర్ నేరగాళ్ల చేతికి చిక్కితే యూపీఐ పేమెంట్స్ ద్వారా బ్యాంక్ ఖాతాల నుండి నగదు విత్‌డ్రా చేసే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఈ నేపథ్యంలో బాధితుల అకౌంట్ల భద్రత కోసం గతంలో ఫ్రీజ్ చేసిన ఖాతాలను పరిశీలించి, సైబర్ నేరాలతో సంబంధం లేని సాధారణ వ్యక్తులు కు సంబంధిచీచి ఈ రోజు 103 బ్యాంక్ ఖాతాలను అన్‌ఫ్రీజ్ చేశామని ఆయన వెల్లడించారు. ఫోన్ పోయిన వెంటనే అప్రమత్తమై సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేయాలని, తద్వారా ఆర్థిక నష్టాలను అరికట్టవచ్చని ఈ సందర్భంగా ఆయన సూచించారు. మొబైల్ ఫోన్లు పోగొట్టుకుని తిరిగి పొందిన పలువురు బాధితులు తమ అనుభవాలను పంచుకున్నారు. అల్వాల్‌లో జరిగిన ఎగ్జిబిషన్‌కు రెండు నెలల క్రితం తన పిల్లలతో వెళ్లిన ఓ మహిళ తన బ్యాగ్‌తో పాటు మొబైల్ ఫోన్ పోయిందని తెలిపారు. వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేశానని, ఫోన్‌కు కాల్ చేసినప్పుడల్లా స్విచ్ ఆఫ్ రావడంతో తిరిగి దొరుకుతుందో లేదో అని ఆందోళన చెందానని చెప్పారు. అయితే సైబరాబాద్ పోలీసులు కృషి చేసి తన ఫోన్‌ను తిరిగి అందజేయడంతో వారికి కృతజ్ఞతలు తెలిపారు.మరో బాధితుడు తన మొబైల్ ఫోన్ పోయి చాలా కాలం అయిపోయిందని, ఇక అది దొరకదని భావించానని తెలిపారు. అయితే పోలీసులు అకస్మాత్తుగా ఫోన్ చేసి తన ఫోన్ దొరికిందని చెప్పడంతో ఎంతో ఆనందంగా అనిపించిందని చెప్పారు.

రీంనగర్‌కు చెందిన మరో వ్యక్తి తన కూతురిని చూడటానికి నార్సింగ్ ప్రాంతానికి వచ్చినప్పుడు రోడ్డుపై నడుస్తుండగా జేబులో నుంచి మొబైల్ ఫోన్ పడిపోయిందని తెలిపారు. ఆ ఫోన్‌లో తన బ్యాంక్ ఖాతా వివరాలు మరియు ఇతర ముఖ్యమైన సమాచారం ఉండటంతో ఎవరైనా దుర్వినియోగం చేస్తారేమోనని భయపడ్డామని చెప్పారు. అయితే సైబరాబాద్ పోలీసులు కృషి చేసి తన ఫోన్‌ను తిరిగి అందజేయడంతో సంతోషం వ్యక్తం చేశారు. విశాఖపట్నానికి చెందిన వ్యక్తి లోన్ యాప్ మోసానికి గురయ్యానని తెలిపారు. చిన్న మొత్తంలో లోన్ తీసుకున్న తర్వాత తన వద్ద నుంచి అధిక మొత్తంలో డబ్బులు వసూలు చేశారని చెప్పారు. డబ్బులు చెల్లించకపోతే తన ఫోటోలను మార్ఫింగ్ చేసి సోషల్ మీడియాలో పెట్టేస్తామని బెదిరించారని తెలిపారు. తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొన్న సమయంలో సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేయగా సమస్య నుంచి బయటపడగలిగానని, పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు.

కార్యక్రమం లో క్రైమ్స్ డీసీపీ ఎ. ముత్యం రెడ్డి, సైబర్ క్రైమ్స్ డీసీపీ టి. సాయి మనోహర్, క్రైమ్స్ ఏసీపీ వై. నాగేశ్వర్ రావు, ఇన్‌స్పెక్టర్లు బి. భూపాల్ గౌడ్, ఇన్‌స్పెక్టర్, సీసీఎస్ కుకట్‌పల్లి, కె. రవి కుమార్, ఇన్‌స్పెక్టర్, సీసీఎస్ షంషాబాద్, పి. దాలి నాయుడు, ఇన్‌స్పెక్టర్, సీసీఎస్ కుత్బుల్లాపూర్, ఎ. రవి కుమార్, ఇన్‌స్పెక్టర్, సీసీఎస్ కుకట్‌పల్లి, పి. రాజేష్, ఇన్‌స్పెక్టర్, సీసీఎస్ రాజేంద్రనగర్, ఐటి ఇన్స్పెక్టర్ నరసింహ తథితరలు పాల్గొన్నారు.

# విశ్వ బ్రాహ్మణ సొసైటీలకు బడ్జెట్‌లో రూ.1000 కోట్లు ఇవ్వాలి



హుస్నాబాద్, జనత న్యూస్:తెలంగాణ రాష్ట్ర విశ్వ బ్రాహ్మణ కోఆపరేటివ్ సొసైటీలకు రాష్ట్ర ప్రభుత్వం 2026--27 బడ్జెట్‌లో రూ. 1,000 కోట్లు సబ్సిడీగా కేటాయించాలని రాష్ట్ర విశ్వ బ్రాహ్మణ ప్రాథమిక సంఘాల అభివృద్ధి, సంక్షేమ సమాఖ్య ప్రతినిధులు కోరారు. ఈ మేరకు బీసీ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌కు మంగళవారం హుస్నాబాద్‌లోని ఆయన కార్యాలయంలో వినతిపత్రం సమర్పించారు.విశ్వ బ్రాహ్మణ కోఆపరేటివ్ సొసైటీల ద్వారా సమాజానికి ఉపాధి, వృత్తి పరమైన ఆర్థిక సహాయం అందేలా చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు. అలాగే నిలిపివేసిన సొసైటీల ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్లను వెంటనే ప్రారంభించాలని కోరారు.కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు తొవిటి సదానంద చారి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాటూరి విద్యాసాగర్, కోశాధికారి కాసుల కిరణ్ కుమార్, కార్యనిర్వాహక కార్యదర్శి పోలోజు రాజ్ కుమార్ చార్యులు, కార్యదర్శి కందుకూరి శ్రీనివాస్, ఉపాధ్యక్షురాలు మాచనపల్లి కవిత, కార్యవర్గ సభ్యులు జ్యోతి రాణి, మాచనపల్లి రజిత తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛ హుస్నాబాద్‌గా తీర్చిదిద్దుదాం

**మున్సిపల్ చైర్‌పర్సన్ దండి లక్ష్మి**



హుస్నాబాద్,జనత న్యూస్: పట్టణ ప్రజలందరూ వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పట్టణ పరిశుభ్రతను కాపాడి, హుస్నాబాద్‌ను స్వచ్ఛ పట్టణంగా తీర్చిదిద్దేందుకు సహకరించాలని పురపాలక సంఘ చైర్‌పర్సన్ దండి లక్ష్మి కోరారు. మంగళవారం పట్టణంలోని 14, 16వ వార్డుల్లో 'ప్రజా పాలన పట్టణ ప్రణాళిక' కార్యక్రమంలో భాగంగా కమిషనర్ మల్లికార్జున్‌తో కలిసి ఆమె పర్యటించారు.ఈ సందర్భంగా జేసీబీ సహాయంతో మురుగు కాలువల్లో పేరుకుపోయిన చెత్తను తొలగించి, వర్షపు నీరు సాఫీగా వెళ్లేందుకు వీలుగా స్టోమ్ వాటర్ డ్రైన్ల వద్ద స్క్రీనింగ్ బార్లను ఏర్పాటు చేశారు.అనంతరం చైర్‌పర్సన్ మాట్లాడుతూ... పట్టణ ప్రజలు బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేయకూడదని, పర్యావరణానికి హాని కలిగించే సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను పూర్తిగా నిషేధించాలని సూచించారు. పారిశుధ్య నిర్వహణలో మున్సిపల్ సిబ్బందికి ప్రజలు పూర్తి స్థాయిలో సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్‌పర్సన్ చిత్తారి పద్మ, స్థానిక కౌన్సిలర్లు, ప్రజా ప్రతినిధులు, మున్సిపల్ అధికారులు, మెప్మా రిసోర్స్ పర్సన్లు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# బస్ స్టేషన్‌ను పరిశుభ్రంగా ఉంచుకుందాం



హుస్నాబాద్,జనత న్యూస్:హుస్నాబాద్ బస్ స్టాండ్ నుంచి రాకపోకలు సాగించే ప్రయాణికులు వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు స్టేషన్ ప్రాంగణాన్ని క్లీన్ అండ్ గ్రీన్‌గా ఉంచడంలో సహకరించాలని స్టేషన్ మేనేజర్ లకవత్ హరి నాయక్ కోరారు. '99 రోజుల ప్రజా పాలన పట్టణ ప్రణాళిక' కార్యక్రమంలో భాగంగా, డిపో మేనేజర్ వెంకన్న నాయక్ ఆదేశాల మేరకు మంగళవారం బస్ స్టేషన్ ఆవరణలో పారిశుద్ధ్య పనులను నిర్వహించారు.ఈ సందర్భంగా సిబ్బందితో కలిసి ఆవరణలోని చెత్తాచెదారాన్ని తొలగించి, మరుగుదొడ్లను శుభ్రం చేయించారు. అనంతరం హరి నాయక్ మాట్లాడుతూ.. బస్ స్టేషన్ మన ఇల్లు లాంటిదని, బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేయకూడదని సూచించారు.ప్రయాణికుల సౌకర్యార్థం డస్ట్ బిన్లను ఏర్పాటు చేశామని, సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను పూర్తిగా విస్మరించాలని కోరారు. 'స్వచ్ఛ హుస్నాబాద్ బస్ స్టేషన్' లక్ష్యంగా గార్డెన్ నిర్వహణను మెరుగుపరుస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పదో తరగతి విద్యార్థులకు పరీక్ష సామగ్రి పంపిణీ

**సుందరగిరి విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించాలి**

**మాజీ అలయ చైర్మన్ జంగ రాజిరెడ్డి**

చిగురుమామిడి,జనత న్యూస్:సుందరగిరి జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థులు వార్షిక పరీక్షల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించి, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని మాజీ ఆలయ చైర్మన్ జంగ రాజిరెడ్డి ఆకాంక్షించారు.సోమవారం కాశింపేటలోని ప్రసిద్ధ శ్రీ మానసదేవి ఆలయంలో విద్యార్థుల పేరిట ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం విద్యార్థులకు అవసరమైన పరీక్ష సామగ్రిని (పెన్నులను) పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... విద్యార్థులు క్రమశిక్షణతో చదివి పాఠశాలను జిల్లాలోనే అగ్రగామిగా నిలపాలని కోరారు. కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించినప్పుడే గ్రామానికి, తల్లిదండ్రులకు గర్వకారణమని పేర్కొన్నారు.విద్యార్థులంతా ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాసి మంచి ర్యాంకులు సాధించాలని ఆయన ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# మహిళా విద్యా ప్రదాత సావిత్రిబాయి పూలే సేవలు చిరస్మరణీయం

**ఉల్లంపల్లిలో ఘనంగా 129వ వర్ధంతి వేడుకలు**



చిగురుమామిడి, జనత న్యూస్:మహిళా సాధికారత కోసం, అక్షరాస్యత కోసం తన జీవితాన్ని ధారబోసిన దేశపు తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే నేటి తరానికి ఆదర్శప్రాయురాలని ఎంపీడీఓ విజయ్ కుమార్ కొనియాడారు.మంగళవారం ఉల్లంపల్లి గ్రామంలో సావిత్రిబాయి పూలే 129వ వర్ధంతి వేడుకలను సర్పంచ్ అలువాల శంకర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని పూలే దంపతుల విగ్రహాలకు పూలమాలలు వేసి గ్రామస్తులు ఘన నివాళులు అర్పించారు.ముఖ్య అతిథిగా హాజరైన ఎంపీడీఓ విజయ్ కుమార్ మాట్లాడుతూ.. నాటి సమాజంలో అనేక వివక్షలు, అడ్డంకులను ఎదుర్కొని మహిళలకు విద్యను చేరువ చేసిన మహనీయురాలు సావిత్రిబాయి అని పేర్కొన్నారు. ఆమె పోరాట ఫలితమే నేడు మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని తెలిపారు.ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరైన ఓయూ జేఏసీ వైస్ చైర్మన్ గంపల శ్రీనివాస్ మాట్లాడుతూ.. వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి, స్త్రీల విద్యా వికాసానికి పూలే దంపతులు చేసిన కృషి అనన్యసామాన్యమని అన్నారు. వారి ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టాలని పిలుపునిచ్చారు. గ్రామంలో పూలే దంపతుల విగ్రహాలను ఏర్పాటు చేసి, వారి స్ఫూర్తిని చాటుతున్న గ్రామస్తులను ఆయన అభినందించారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కానవేని జితేందర్, వార్డు సభ్యులు కొత్త మధు, గ్రామ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు శివకుమార్, పంచాయతీ కార్యదర్శి జ్యోతి, ఉపాధ్యాయులు సాధిక్, మసరత్ అలీ తదితరులు పాల్గొన్నారు.

# యాదగిరీశుడి హుండీ ఆదాయం రూ.1.86 కోట్లు



యాదగిరిగుట్ట : యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవస్థానం హుండీలను ఆలయ అధికారులు మంగళవారం లెక్కించారు. గత 28 రోజులుగా భక్తులు స్వామివారి హుండీలలో సమర్పించిన కానుకలను మంగళవారం ఉదయం నుండి సాయంత్రం వరకు కొండ కింద ఉన్న వ్రత మండప హాల్ లో కౌంట్ చేశారు. ఈ లెక్కింపులో 28 రోజులుగా హుండీలలో భక్తులు సమర్పించిన కానుకల ద్వారా ఆలయానికి రూ.1,86,44,511 ఆదాయం సమకూరింది. అదేవిధంగా 57 గ్రాముల బంగారం, 2 కిలోల 750 గ్రాముల వెండి సైతం సమకూరిందని ఆలయ ఈవో భవానీ శంకర్ తెలిపారు. అలాగే విదేశీ కరెన్సీ సైతం భక్తులు హుండీలలో భారీగా సమర్పించారు. అమెరికా 329 డాలర్లు, ఇంగ్లాండ్ 40 పౌండ్లు, కెనడా 160 డాలర్లు, యూరప్ 5, రియాల్ 3, ఆస్ట్రేలియా 30, ఇండోనేషియా 1000, సౌతాఫ్రికా 50, బ్రెజిల్ 5, మలేషియా 10, బెహ్రీన్ 1, హాంకాంగ్ 510, నేపాల్ 45 కరెన్సీ వచ్చినట్లు ఆలయ అధికారులు వెల్లడించారు.

EDITED, PRINTED PUBLISHED AND OWNED BY YAMSANI SHIVA KUMAR, PRINTED AT SRI BALAJI PRINTING PRESS, H.NO : 4-4-85, KARIMNAGAR-504001 DISTRICT TELANGANA PUBLISHED AT H.NO:6-2-7A, HANMANWADA, JAGITYAL, VIL & MDL.DIST.KARIMNAGAR 506327 EDITOR : YAMSANI SHIVA KUMAR RNI NO: TELTEL/2014/55206, CELL NO: 79-89867251 Email: janathadaily@gmail.com